# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 10 కృష్ణా/విజయవాడ అక్టోబర్ - 2023 పేజీలు - 36 రూ.20.00




# స్వర్ణోత్సవ ప్రారంభ సంబరాలు

ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

**ఎన్.కుమార్ రాజా**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు

ఐ.ప్రసాదరావు

ఎం.జోగిరాజు

ఎం.లలితశ్రీ

ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం - అంతర్జాతీయం | - 04 |
| అంబరాన్నంటిన స్వర్ణోత్సవ సంబరాలు | - 05 |
| ఒకరినొకరు సహకరించుకుంటేనే... | - 08 |
| యుటియఫ్ వేగు చుక్క కావాలి | - 09 |
| నిత్య చైతన్యశీలి నాగటి నారాయణ | - 13 |
| యుటియఫ్ ప్రాతినిధ్యాలు | - 14 |
| స్వర్ణోత్సవ వేడుకలలో సీనియర్లకు .. | - 15 |
| స్వర్ణోత్సవ వేడుకలలో ప్రసంగాలు | - 17 |
| స్వర్ణోత్సవ సంబరాలు | - 18 |
| స్వర్ణోత్సవ వేడుకలలో సాంస్కృతిక ... | - 20 |
| ప్రశ్నోత్తరాలు | - 21 |
| స్వర్ణోత్సవ గీతం | - 22 |
| స్వర్ణోత్సవ ప్రచార యాత్రలు | - 23 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 31 |



| | | | |
|---|---|---|---|
| 5 సం॥ చందా | : | ` | 850-00 |
| 2 సం॥ చందా | : | ` | 375-00 |
| సం॥ చందా | : | ` | 200-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**


**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# జిపిఎస్ కాదు - పాత పెన్షన్ పథకమే అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 27 చీకటి రోజు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ స్థానంలో గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్ అమలు చేసేలా గ్యారంటీ పెన్షన్ పథకాన్ని చట్టం చేస్తూ శాసన సభలో ఆమోదం తెలిపిన రోజు. ఈ చర్య రాష్ట్రంలో వేలాదిమంది సిపిఎస్ ఉద్యోగులను, ఉపాధ్యాయులను తీవ్ర నిరాస, నిస్పృహ లకు గురి చేసింది. వారిలో ఆగ్రహావేశాలు తెప్పించింది.

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న ప్రస్తుత ప్రభుత్వం మాట మార్చి గ్యారంటీ పెన్షన్ పథకాన్ని తెచ్చేందుకు చట్టం చేసింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంలో లాగానే గ్యారంటీ పెన్షన్ పథకంలో కూడా ఉద్యోగ , ఉపాధ్యాయులు ప్రతి నెల తమ జీతం నుండి కంట్రీబ్యూషన్ చెల్లించాల్సిందే. కనుక ఈ పథకం ఏ మాత్రం ఆమోదయోగ్యమైన పెన్షన్ పథకం కాదు.

పాత పెన్షన్ పథకంలో ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించకుండానే ఉద్యోగి చివరి బేసిక్ పేలో 50% వరకు పెన్షన్‌గా లభిస్తుంది. పైగా గ్రాట్యూటి, కుటుంబ పెన్షన్ ప్రావిడెంట్ ఫండ్ వంటి అదనపు సౌకర్యాలు పాత పెన్షన్ పథకంలో ఉంటాయి. ఉద్యోగులు , ఉపాధ్యాయులు తమ జీవితంలో అతి ముఖ్యమైన కాలం ప్రభుత్వ సేవలకు అంకితం చేసినందుకు ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితాలు సవ్యంగా సాగి పోయేలా చూడడం తమ బాధ్యతగా భావించి 1956లో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షన్ స్కీమ్ మొదట ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వాలు అదే బాటలో నడిచాయి. 1991 లో నయా ఉదారవాద విధానాలు అమలు చేసిన నాటి ఎన్.డి.ఏ. ప్రభుత్వం 2003లో సిపిఎస్ ను తెస్తే మన రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో సిపిఎస్ అమలులోకి తెచ్చింది.

ఈ విధానాన్ని నిరసిస్తూ నాటి నుండి ఉద్యోగ , ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. ఫలితంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖాండ్ రాష్ట్రాలు సిపిఎస్ క్రింద కేంద్ర పిఎఫ్.ఆర్.డిఏ కు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని కోరాయి. పంజాబ్ ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో ఓపిఎస్ తెచ్చేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కేరళ, తమిళనాడు, కర్నాటక సహా పలు రాష్ట్రాలు పాతపెన్షన్ వర్తింపుపై ప్రయత్నాలు చేస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల పలు రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడుతుంటే, తూ.చా. తప్పక అమలు చేస్తున్న రాష్ట్రంగా మన ప్రభుత్వం దిగజారింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామన్న హామీని అమలు చేయాల్సిన మన రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్ చట్టం చేయటం ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించడమే. ఇప్పటికైనా గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓ.పి.ఎస్) అమలు చేయాల్సిందే. అలా చేయని పక్షంలో ఉద్యగ, ఉపాధ్యాయ లోకం తమ హక్కుల సాధన కోసం ఉద్యమించక తప్పదు.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**



# జాతీయం అంతర్జాతీయం

ఐ.ప్రసాదరావు
సంపాదకవర్గ సభ్యులు
ఐక్యఉపాధ్యాయ

## ప్రపంచ వారసత్వ జాబితాలో శాంతినికేతన్

నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్"శాంతినికేతన్ "యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చబడింది. ఠాగూర్ తండ్రి మహర్షి దేవేంద్రనాథ్ 1863లో స్థాపించబడిన ఈ శాంతినికేతన్ తదుపరి రవీంద్రనాథ్ ఠాగూర్ హయాంలో" విశ్వ భారతి విశ్వ విద్యాలయం"గా మార్చబడింది. అనేక మందికి విద్య అందించి, ఎందరో మేధావులకు నిలయంగా వర్ధిల్లుతుంది.

## మహిళా బిల్లుకు మోక్షం

సుమారు 27 సం॥గా పార్లమెంటులో పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఎట్టకేలకు ఉభయసభలు ఏకగ్రీవంగా సెప్టెంబర్ 21న ఆమోదించారు. దేశంలో సగం పైబడి రాష్ట్రాల ఆమోదం పొందిన తరువాత రాష్ట్రపతి సంతకంతో చట్టంగా రాబోతుంది. చట్టసభల్లో మహిళలకు 33% శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో దేవగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో తెరమీదకు వచ్చిన ఈ బిల్లు నేడు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం దేశ మహిళలకు గౌరవం లభించడం తోపాటు భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక భూమిక పోషించే అవకాశం లభిస్తుంది. నూతన పార్లమెంటులో ఏకగ్రీవంగా ఎన్నికైన మొట్టమొదటి బిల్లుగా చరిత్ర పుటల్లో నిలుస్తుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలతో ముడిపెట్టకుండా, వెంటనే 2024 ఎన్నికల్లో అమలు పరిచే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం, పలు ప్రతిపక్ష పార్టీలు కోరాయి. ఓబీసీ కోటా తేల్చాలని కోరారు. "నారీశక్తీ వందన్ అభియాన్" పేరుతో ప్రవేశ పెట్టిన ఈ బిల్లు చట్టసభల్లో మహిళలకు 33% శాతం రిజర్వేషన్లు త్వరగా అమలులోకి రావాలని కోరుకుందాం...

## స్కూళ్ళలో " షీ" క్రేట్ స్టూడెంట్స్....

ఇటీవల కాలంలో పాఠశాలల్లో, కళాశాలల్లో, వసతి గృహాల్లో, వివిధ సంస్థల్లో మైనర్ బాలికపై, ఉద్యోగినిపై వేదింపులు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ గూఢచారులను నియమిస్తున్నారు. వీరు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లతోపాటు ఫోక్సో చట్టం, కేసులు, శిక్షలు వివరిస్తారు. ఆకతాయిలుపై ఎలా నిఘా ఉంచాలి, పోలీసులను సంప్రదించే తీరు, ఏ సమస్యపై ఎలా స్పందించాలి..!? ఎవరికి ఫిర్యాదు చేయాలి వంటి అంశాలపై శిక్షణ ఇస్తారు. ఈ షీ టీమ్స్ గూడచారులు ఎల్లప్పుడూ పోలీసుల ఆధ్వర్యంలో ఉంటారు. దీంతో ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందిస్తారు. క్షేత స్థాయికి వెళ్ళి అనుమానితులను విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. ఇటువంటి గూఢచారి వ్యవస్థను అన్ని చోట్లా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## నేపాల్‌లో ఉపాధ్యాయుల సమ్మె....

ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చే విద్యా సంస్కరణ బిల్లుకు వ్యతిరేకంగా నేపాల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేపాల్ లో ఉపాధ్యాయుల సమ్మె చేపట్టారు. ఉపాధ్యాయుల నియామకాలు, ప్రొమోషన్లు, బదిలీలు స్కూల్స్ పై నియంత్రణ, పర్యవేక్షణ వంటి అంశాలు అన్నియు స్థానిక సంస్థలకు అప్పచెప్పే నూతన విద్యా సంస్కరణ బిల్లు భవిష్యత్తులో విద్యా రంగానికి ప్రమాదం అని తెలిపారు. 1.10 లక్షల మంది ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా, దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది విద్యార్థుల చదువులు గందరగోళంలో పడ్డాయి. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఈ నూతన సంస్కరణల బిల్లు ఉపసంహరించాలని పలువురు కోరుతున్నారు..

## పత్రికా స్వేచ్ఛ సూచీ లో భారత్ అట్టడుగున..

"రిపోర్ట్స్ విత్ అవుట్ బోర్డర్స్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాల్లో పత్రిక స్వేచ్ఛ పై సర్వే చేయగా, అందులో భారత్ 161వ స్థానంలో ఉండుట ఆందోళన కలుగుతోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్‌లో భావప్రకటనా స్వేచ్ఛను హరించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు అని, తరచూ పత్రికలు సామాజిక మాధ్యమాలపై, వివిధ కార్మిక, ఉద్యోగ ఉపా ధ్యాయ కార్మికుల సంస్థలు, నాయకులపై ఆంక్షలు విధిస్తూ భావప్రకటనా స్వేచ్ఛను హరించే చర్యలు చేపట్టడం, తరచూ ఇంటర్నెట్ షట్ డౌన్ వలన పత్రిక స్వేచ్ఛ సూచీలో భారత్ దిగజారుతున్నది అని తెలిపారు. ఇకనైనా భావప్రకటనా స్వేచ్ఛను హరించే చర్యలు ఉపసంహ రించాలని పలువురు కోరుతున్నారు.

## కుర్దిస్థాన్ టీచర్ల జీతాల బకాయిలు

ఇరాక్ దేశంలోని కుర్దిస్థాన్‌లో ఉపాధ్యాయులు, విద్యా సహాయక సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం, బకాయిల ప్రభావం తీవ్రంగా ఉందని టీచర్స్ యూనియన్ (కేటియు) అధ్యక్షుడు అబ్దుల్ వాహెద్ మహమ్మద్ హాజే ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కుర్దిస్థాన్ ప్రాంతీయ ప్రభుత్వం మరియు ఇరాకీ ఫెడరల్ ప్రభుత్వానికి మధ్య వివాదం కారణంగా ఒక నెలల తరబడి జీతం ఇస్తామని వాయిదా వేస్తూ, 2015 చివరి నుంచి 2016 వరకు జీతంలో 20 నుంచి 70% బలవంతంగా ప్రభుత్వం పొదుపు చేయించింది. 2015లో 4 నెలలు, 2019లో 8 నెలలు పూర్తిగా జీతాలు చెల్లించలేదు. 2020 సం॥లో 18 నుండి 21% జీతంలో కోత విధించింది. ఇవన్నీ జిఓ నం.23; తేదీ.2008 మరియు 1960 సివిల్ సర్వీస్ లా నం.24 ప్రకారం చట్ట విరుద్ధం. కుర్దిష్ ప్రజల పట్ల నిర్ధయగా ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఉపాధ్యాయులు, సిబ్బంది కుటుంబాలను కష్టాలలోకి నెట్టాయి. బకాయిల పట్ల ప్రభుత్వ మౌనం ప్రజలకు కోపం పెంచుతుందనీ, ఈ అన్యాయాన్ని సహించేది లేదని కేటియు యూనియన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.




# అంబరాన్నంటిన స్వర్ణోత్సవ సంబరాలు

నిర్బంధాల పడగనీడలో ఉపాధ్యాయ లోకమంతా నిస్తేజం, నైరాశ్యం నిండుకున్న వేళ వారిలో ఉత్సాహాన్ని, ఉద్యమ స్ఫూర్తిని రగిలించేలా యుటియఫ్ స్వర్ణోత్సవ సంబరాలు అక్టోబర్ 1 విజయవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. 1974 ఆగష్టు 10న ఆవిర్భవించిన యుటియఫ్ 49 వసంతాలు పూర్తి చేసుకుని 50వ యేట అడుగిడిన సందర్భంలో ఈ ఉత్సవాలు జరిగాయి.

స్వర్ణోత్సవ ఉత్సవాల ప్రారంభ వేడుకలకు హాజరు కావాలంటూ శ్రీకాకుళం, శ్రీసత్యసాయి జిల్లాల నుండి ప్రచార యాత్రలు జరిగాయి. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నుండి ప్రారంభమైన ప్రచార యాత్రకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి ప్రారంభమైన ప్రచార యాత్రకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ నాయకత్వం వహించారు. సెప్టెంబర్ 21 నుండి 29 వరకు 9 రోజుల పాటు సాగిన ప్రచార యాత్ర అన్ని జిల్లాలలో ముఖ్య కేంద్రాలను కలుపుకుంటూ సాగింది. ప్రతి కేంద్రంలో ఆ ప్రాంత సీనియర్ నాయకత్వంతో పతాకావిష్కర ణలు కావించడం, అందరూ కలసి పతాకా గేయం ఆలపించడం, ఉత్తేజ పరిచేలా రాష్ట్ర నాయకత్వం ప్రసంగించడం హాజరైనవారిలో ఉత్తేజాన్ని రగిలించింది. స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలకు తరలి రావాలంటూ రాష్ట్ర నాయకత్వం చేసిన విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది. హాజరైన ఆశేష జనవాహిని ఈ వేడుకలకు సాక్షీ భూతంగా నిలిచింది.

**స్వర్ణోత్సవాలు ప్రారంభించిన రాష్ట్ర నాయకత్వం :**

ఉద్యమ సీనియర్ నాయకులు, పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించగా, సీనియర్ నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అమరజీవులకు నివాళులర్పించారు.



సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) పుట్టుకే ఒక చారిత్రక అవసరం. నిరంకుశ, అవకాశవాద, వేర్పాటువాద ధోరణులకు వ్యతిరేకంగా ప్రాంతీయ, మేనేజ్‌మెంట్ గోడలను బ్రద్ధలకొట్టి అన్ని కేడర్ల ఉపా ధ్యాయులను ఐక్యంచేసి యుటియఫ్ ఆవిర్భవించింది.



ఉపాధ్యాయుల హక్కుల కోసం, వారిని సమాజంలో గౌరవప్రదంగా నిలపడం కోసం ఎన్నో ఎన్నెన్నో పోరాటాలు, ఐక్యఉద్యమాలు నడిపింది. అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తూ అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించింది. 3000 సభ్యత్వంతో ప్రారంభమైన ఈ సంఘం, నేడు 1,40,000 సభ్యత్వంతో ఇరురాష్ట్రాలలో దినదినం ప్రవర్ధమానమై ఎదుగుతున్నది.

మన పూర్వ నాయత్వం చేపట్టిన ఉద్యమాలు, పోరాటాలు వారు సాధించి పెట్టిన హక్కులు - రాయితీలు అసమాన్యం. మన సంఘం 49 వసంతాలు పూర్తి చేసుకుని 50వ యేట అడుగు పెట్టిన శుభ సందర్భంలో 50 యేళ్ళ ఉత్సవాలు జరుపుకోవాలి. ఈ రోజు నుండి ప్రారంభించి సంవత్సరమంతా ఈ ఉత్సవాలు జరగాలి. మన పూర్వపు నాయకత్వం పోరాట స్ఫూర్తిని, త్యాగనిరతిని నిరంతరం గుర్తుచేస్తూ, యుటియఫ్ లెగసీ కలకాలం ఎగసిపడేలా భవిష్యత్ సాగాలని కోరుకుంటూ" స్వర్ణోత్సవ సంబరాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

అనంతరం యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు నగరా మ్రోగించి స్వర్ణోత్సవాలను ప్రారంభించారు.

**ఆట్టహాసంగా ప్రారంభ వేడుకలు :**

స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర నాయకత్వం ప్రకటించ గానే ఉద్యమ గీతాలు, కళా రూపాలతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. కా.తెలకపల్లి రచించిన "జిందాబాద్ యుటియఫ్ - జిందాబాద్ జిందాబాద్" గీతం ఆలపించడంతో అందరిలో ఉత్సాహం పెల్లుబికింది. వేదికమీద ఉన్న నాయకత్వం, హాజరైన సభ్యులు పాటకు తగ్గట్టుగా నర్తించడంతోబాటు గొంతు కలపడంతో సభా ప్రాంగణమంతా ఉర్రూతలూగింది. అనంతరం కా. దేవేంద్ర రచించిన "ప్రతి అడుగు సాహసమే, అనుక్షణం సమరమే..." గీతంతో హోరెత్తింది. యుటియఫ్ సాంస్కృతిక బృందం (గీతాంజలి) ఆలపించిన ఉద్యమ గీతాలు, డప్పుల వాయిద్యం, కొమ్ము డ్యాన్స్ ఆలరించాయి. ముఖ్యంగా ఆరు నిమిషాలలో 60 రకాల వాయిద్యాలను వాయిస్తూ సిద్ధార్ధ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థినులు చేసిన నృత్యం సభికులను కట్టిపడేసింది.

**స్వర్ణోత్సవాల లోగో - కాయిన్ విడుదల**

యుటియఫ్ స్వర్ణోత్సవ సందర్భంగా రూపొందించిన లోగోను సీనియర్ నాయకులు అంజిరెడ్డి, నరహరి ఆవిష్కరించారు. అనంతరం స్వర్ణోత్సవాల జ్ఞాపికగా బంగారు నాణాన్ని విడుదల చేయడం జరిగింది. జ్ఞాపికను సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, సి.కమలకుమారి ఆవిష్కరించగా బంగారు నాణెంను ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వి., సాబ్జీ విడుదల చేసారు.

**స్ఫూర్తిని ఇచ్చిన ప్రసంగాలు :**

పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కె.ఎస్.లక్ష్మణరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ యుటియఫ్ ఏర్పడి 49 ఏళ్ళు గడచి 50వ సం॥లో



అడుగుపెట్టిన సందర్భంగా మనమందరం సంబరాలు జరుపుకోవాలి. ఏవిఎస్, రామిరెడ్డి, మైనేని, వత్సవాయి సూర్య నారాయణ రాజు వారి జీవితాలను త్యాగం చేసి ఉపాధ్యాయ ఉద్యమంలో కీలక పాత్ర వహించి అమరులయ్యారు. ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో యుటియఫ్‌ది ఒక ప్రత్యేక స్థానం. ఈ సందర్భంగా మన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. (1) ఈ సమాజంలో అందరు చదువుకోవాలని రాజ్యాంగం చెబుతుంది. దీనికోసం ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం యుటియఫ్ లక్ష్యం కావాలి. (2) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ నూతన విద్యా విధానం-2020 సామాజిక న్యాయానికి వ్యతిరేకం. ప్రవేటీకరణకు, మతతత్వానికి ప్రోత్సాహా నిస్తుంది. కనుక ఎన్ఇపి-2020 వ్యతిరేకించాలి. (3) ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా సామాజిక భద్రత అయిన పాత పెన్షన్ విధానం సాధించుకుందాం. దీనిని తిరిగి సాధించుకోవాలి.



ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ॥ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ తనకు యుటియఫ్‌తో 45ఏళ్లుగా ఉన్న అను బంధాన్ని గుర్తి చేసుకున్నారు. ఈ రోజు సమాజంలో వస్తున్న ధోరణులు, ఆలోచనలు ఉపాధ్యాయుల చైతన్యాన్ని హరించి వేస్తున్నాయని, ఉపాధ్యాయుల్లో సంఘ చైతన్యం, సామాజిక చైతన్యం కలిగించే బాధ్యత యుటియఫ్ తీసుకోవాలన్నారు. కుల, మత ధోరణులకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా భావితరాలకు వేగు చుక్కలా నిలవాలని ఆకాంక్షించారు.



మరో ముఖ్య అతిథి తెలకపల్లి రవి మాట్లాడుతూ రాజకీయ స్వార్ధంతో రాష్ట్రం రెండుగా విభజించినా రెండు రాష్ట్రాల నాయకత్వం ఒకే వేదికపైకి వచ్చి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌లో ఐక్యతను సార్ధకం చేసారని అన్నారు. విద్యా వ్యవస్థను ప్రజా జీవితంలో విలువలు కాపాడుకుంటూ సమాజంలో ఏర్పడుతున్న విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మాతృభాషలో విద్యా బోధన కోసం కృషి చేయాలని ఉద్బోధించారు.



రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య ప్రసంగిస్తూ కొఠారి కమీషన్ సిఫార్సుల కనుగుణంగా మాతృభాషలో ప్రాథమిక విద్యా బోధన, కామన్ స్కూల్ సిస్టమ్‌కు ఏర్పాటు కోసం యుటియఫ్ మొదటి నుండి పోరాడిందని, దానిని కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం విద్యా కార్పొరేటీకరణ విధానాలను వేగంగా అమలు జేస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలలు కాపాడుకునేందుకు పాలకుల వైఖరిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కోరారు.



సీనియర్ నాయకులు ఎం.నరహరి మాట్లాడుతూ రాజకీయ స్వార్ధం వల్ల తెలుగు రాష్ట్రాలుగా విభజించినా, మానసికంగా మన మంతా ఒక్కటిగానే ఉన్నామన్నారు. సంఘం ప్రారంభించిన తొలి నాళ్లలోనే ఎమర్జెన్సీ ఎదుర్కొన్నామని, ఆనాడు పాఠశాల పని వేళలు, పని దినాల పెంపుకు వ్యతిరేకంగా పోరాడమని గుర్తు చేసారు. తూర్పుగోదావరి జిల్లాలో వి.సూర్యనారాయణరాజు, కర్నూలు జిల్లా కరెన్నలను ప్రభుత్వం జైళ్లలో నిర్బంధించిందని, కడలి గంగిశెట్టిని నిర్బంధంగా పదవీ విరమణ చేయించిందని, అయినా వెరవక పోరాడి సాధించుకున్నామని చెప్పారు. ప్రజా సంఘాలు ఏర్పాటు చేసారని అంజిరెడ్డిని బదిలీ చేసినందుకు వ్యతిరేకంగా పోరాడి బదిలీ నిలుపుదల చేయించన వైనాన్ని వివరించారు. మన మూల సూత్రాలైన అధ్యయనం-అధ్యాపనం-సామాజికస్పృహతో పనిచేస్తూ సంఘం మరింతగా పురోగమించాలని ఆకాంక్షించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యుటియఫ్ రాష్ట్ర తొలితరం కార్యదర్శులలో



ఒకరైన సి.కమలకుమారి మాట్లాడుతూ చెన్నుపాటి వారసత్వంగా యుటియఫ్ సంఘం ఏర్పడిందన్నారు. వెంకటస్వామి, రామిరెడ్డి, మైనేని వంటి నాయకత్వం ప్రేమ, ఆప్యాతలతో పాటు స్ఫూర్తి నింపారు. ప్రతి చిన్న విషయాన్ని కార్యకర్తల ఇబ్బందులను అధిగమించే స్ఫూర్తినిచ్చారు. ఆ స్ఫూర్తి కార్యకర్తలు అడుగులు వేయించ డానికి పనిచేసే దానికి ఉపయోగపడింది. మహిళలు తమలో నెలకొన్న మూఢచారాలు, మూఢనమ్మకాలు తొలగించుకోవాలి. హేదువాదాన్ని నమ్ముకోవాలని అని పిలుపునిచ్చారు.



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ ఏవిఎస్, రామిరెడ్డి, మైనేని, నారాయణ త్యాగాలు నిరంతరం గుర్తు చేసుకోవాలన్నారు. యుటియఫ్ సామాజిక చైతన్యంతో చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. కౌన్సిలింగ్ విధానం సాధించడంలో, అప్రంటీస్ విధానం రద్దు చేయించడంలో యుటియఫ్ పోషించిన పాత్ర మరువ లేనిదన్నారు.



సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ "ప్రథమ మహాసభలు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో, 25 సం॥ల రజతోత్సవాలు కూడా తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జరిగాయని, ఇప్పుడు స్వర్ణోత్సవాలు కూడా తూర్పు గోదావరి జిల్లాలోనే జరగబోతు న్నాయని అన్నారు. రజతోత్సవాల నాటి స్లోగన్ "పచ్చని ఆకులు వెచ్చని భోజనం" మరల గుర్తు చేస్తామన్నారు.



ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ 49 సం॥లు జండా నేలకొరిగి పోకుండా ఒకరి తర్వాత మరొకరు మోసామని గుర్తు చేసారు. ముందు పని చేసినవారు, ప్రస్తుతం పనిచేస్తున్న వారి పనిలో కొంత ఎక్కువ, తక్కువలున్నా ఎవరి ప్రత్యేకత వారిదే నన్నారు. ఈ 49 ఏళ్ల ఉద్యమం ఉపాధ్యాయ స్థితిగతులను మార్చి వేసిందన్నారు. సిద్ధాంతాన్ని భౌతికంగా ఆచరిస్తూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఉపాధ్యాయులు, ప్రజల పక్షాన యుటియఫ్ జండా నిలి చిందన్నారు. విద్యారంగ సంస్కరణలు, సిపిఎస్ రద్దుపై ప్రభుత్వ వైఖరిలోని తప్పులను ఎత్తిచూపారు. వీటిని వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తూ స్వర్ణోత్సవ సంబరాలు అన్ని స్థాయిల్లో జరపాలని కోరారు.

మరో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ యుటియఫ్ జండా సామాన్య ఉపాధ్యా యునికి సైతం గుండె ధైర్యాన్ని ఇచ్చిందని, రూపాయి ఖర్చు లేకుండా సామాన్యుల్ని చట్ట సభల ప్రతినిధులుగా పంపిందని, పాలకు లు ఎవరైనా ఉపాధ్యాయుల జోలికి వస్తే వారిని త్రిప్పికొట్టిందని పేర్కొన్నారు. జిపిఎస్‌కు వ్యతిరేకంగా శాసన మండలిలో చేసిన పోరాటం వివరించారు.



మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్లు అందరినీ ఆహ్వానించి అందరిలో స్ఫూర్తిని కలిగించారని, మన ఆశయాలను, కర్తవ్యాలను ముందుకు తీసుకువెళ్లాని కోరారు.

**ముగింపు :**

స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలకు హాజరైన వేలాది ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని, స్ఫూర్తిని రగిలించేలా కార్యక్రమం అత్యంత జయప్రదంగా జరిగింది. ఈ సందర్భంగా రానున్న సంవత్సర కాలంలో (1) విద్యా సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడుతూనే తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలల పట్ల తిరిగి నమ్మకాన్ని కలిగించేందుకు, ప్రభుత్వ విధానాలలో డొల్లతనాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు తగిన కార్యక్రమాలు తీసుకోవాలి. (2) రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిపిఎస్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం, 01.09.2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తైన 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకోసం నిరవధిక నిరాహారదీక్షలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. రానున్న కాలంలో ఈ రెండు కర్తవ్యాలను అమలు చేసి నిజమైన స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోవాలి.

## హాజరైన సీనియర్లు - పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

యుటియఫ్ ప్రారంభించిన తొలి నాళ్ళనుండి నేటి వరకు యుటియఫ్ జెండాను సగర్వంగా రెపరెపలాడేలా పనిచేసిన రాష్ట్ర సీనియర్ నాయకత్వమంతా ప్రారంభ వేడుకలకు హాజరు కావడం విశేషం. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయినా ఉమ్మడి రాష్ట్రంలో పనిచేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నాయకత్వమంతా ఒకే వేదికపై నిలిచింది.

తెలంగాణ రాష్ట్రం నుండి టిఎస్‌యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి, సీనియర్ నాయకులు ఎం.నరహరి, పి.కృష్ణమూర్తి, సి.కమలకుమారి, ఎన్.రమణయ్యశాస్త్రి, ఎం.సంయుక్త, పి.మాణిక్ రెడ్డి, ఎస్.జియావుద్దీన్, ఎన్.కృష్ణయ్య, బి.నరసింహారావు, డి.మస్తాన్‌రావు, రాష్ట్ర కార్యదర్శులు టి.లక్ష్మారెడ్డి, సిహెచ్.దుర్గాభవాని వేడుకలలో పాలుపంచుకున్నారు.

కాగా, మన రాష్ట్రం నుండి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య, పూర్వ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి సీనియర్ నాయకులు టి.అంజిరెడ్డి, జి.చిట్టిబాబు, వి.మోహనరావు, ఎ.చెన్నకేశవరెడ్డి, ఎ.ఇజ్రాయిల్ రాజు, ఎన్.తాండవకృష్ణ, జి.ప్రభుదాస్, ఎస్.జయ ప్రభ, ఎం.వెంకటేశ్వరెడ్డి, ఎన్.నర్సింహుడు, కె.సత్తిరాజు, కె.పరంధామయ్య, సి.చంద్రశేఖర్, జి.శేషయ్య, ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీల తరపున ఫ్లోర్ లీడర్ కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, మాజీ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వరరావు, డా॥ఎం.గేయానంద్ హాజరయ్యారు.

## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

మెయిల్ : ikyopadhyaya1975@gmail.com

# ఒకరినొకరు సహకరించుకుంటేనే...

ఎన్.వెంకటేశ్వర్లు
UTF రాష్ట్ర అధ్యక్షులు

ఎక్కడో చదివిన గుర్తు...".ఊపిరితిత్తులు గాలిలోని ఆక్సిజన్‌ని తీసుకొని గుండెకు అందిస్తాయి... గుండె ఆ ఆక్సిజన్‌ని రక్తంతో కలిపి అన్ని శరీర భాగాలకు అందిస్తుంది. ఈ రక్తంలో ఎక్కడైనా మలినాలు ఉంటే మూత్రపిండాలు వడపోస్తాయి. ఆక్సిజన్‌తో కూడిన రక్తం మెదడుకు చేరితే దాని ఆలోచనలతో మిగిలిన అవయవాలు కదలికకు సహకారం అందిస్తుందని ... వీటినే జీవక్రియలు అంటారని" మరి మన శరీరంలో ఏ అవయవం గొప్ప? ఆక్సిజన్ ని పీల్చే ఊపిరితిత్తులా? శరీర భాగాలన్నిటికీ రక్తాన్ని సరఫరా చేసే గుండెనా? వ్యర్థాన్ని బయటికి పంపించే కాలేయం, మూత్రపిండాలా? మనం ఆలోచించి శరీర భాగాలన్నింటిని సమన్వయం చేసే మెదడా? ఇవన్నీ కలిసి ఐక్యంగా ఉంటేనే దానికి జీవి అని పేరు. ఈ జీవులలో మనిషి, జంతువులు, పక్షులు.. కనుక ఎవరుగొప్ప ...ఎవరి పని వారే చేసుకుందాం .మా సమస్య మేమే పరిష్కరించుకుంటాము.. అనుభవించేవారికి తెలుస్తోంది...మమ్ములనే చర్చలకు పిలవండి... మహిళల సమస్యలు మహిళలకే తెలుస్తాయి. దళితుల సమస్యలు దళితులకు తెలుస్తాయి అని చెబుతున్నారు.. నిజమే కదా ఏవరిబాధలు వారికేకదా తెలుస్తాయి... మరి జీవి బ్రతకటానికి ఐక్యతా..ఎవరి సమస్యలు వాళ్లే పరిష్కరించు కోవడమా...ఏది అనుచరణీయం ? కాస్త లోతుగా మాట్లాడుకుందాం.

**మీకు తెలుసా...**

నడిచే రోడ్డు, పారేనది ,తాగే నీరు, కాలం చూపే గడియారం, తాగే టీ, కప్పు, తినే ఆహారం ఎవరు చేశారు? తాజ్ మహల్, గేట్ వే ఆఫ్ ఇండియా, పాత, కొత్త పార్లమెంట్ భవన్ ఎవరు కట్టారు.. నిప్పు, చక్రం, ఆవిరి యంత్రం ఎవరు కనుగొన్నారు? ఆధునిక కాలంలో ఓడ, విమానం, రాకెట్ ,జలాంతర్గామి, ఖగోళదర్శిని ఏ దేశస్తులు కనుగొన్నారు. బంగారం, వెండి ఆభరణాలు ఎవరు తయారు చేస్తారో మనకు తెలుసా. నీవు ప్రయాణించే బస్సు, రైలు విమానం లో భాగాలు ఎక్కడెక్కడ తయారయ్యి ఒక రూపాన్ని తీసుకుంటాయో మీకు తెలుసా. బియ్యం, కూరగాయలు ఎవరు ఉత్పత్తి చేస్తారు చెప్పగలవా.. అన్ని అనుభవిస్తున్నాం కదా. **తినేటప్పుడు లేని భేదం నడిచేటప్పుడు లేని భేదం తాగేటప్పుడు లేని భేదం.. విమానంలో వెళ్ళేటప్పుడు లేని భేదం.... మాటలల్లో, చేతలల్లో ఎందుకు.?..** అమ్మ గర్భం నుంచి బయటకు వచ్చేటప్పుడు నిన్ను ఒడిలోకి తీసుకొని ఈ భూమ్మీదకి తీసుకువచ్చిన డాక్టర్, నర్స్ ఎవరు? నీకు చదువు చెప్పి జ్ఞానాన్ని అందించిన గురువు ఎవరు ...? కొద్దిగా ...కొద్దిగా ఇంకా లోతుగా ప్రతి అంశాన్ని పరిశీలిద్దాం. ఐక్యత, సహకారం నుంచే ఇన్ని వస్తువులు, ఇంత జ్ఞానం అనుభవం సంపాదించాము సంథింగ్ రాంగ్... ఎవరో కావాలని పని కట్టుకొని ఐక్యతను దెబ్బ కొడుతున్నారు. **పిడికిలి బిగిస్తేనే పటుత్వం. ఒంటరి వేలు ఎదుటివారి తప్పులు చెప్పడానికి మాత్రమే పనికి వస్తుంది.**

**ఏవిఎక్కడ..**

టమాటా పెరూ దేశంలో; బెండకాయ ఆఫ్రికాలో; వంకాయ, మామిడి ఇండియాలో; అయస్కాంతం జర్మనీలో; యాపిల్ కజకిస్తాన్లో; ఉల్లి ఇరాన్‌లో; క్యారెట్ పర్షియాలో; గుర్రం రష్యాలో; పంది చైనాలో; ఆవు టర్కీ, పాకిస్తాన్‌లో; గొర్రె మెస్పటోమియాలో; బర్రె ఆఫ్రికాలో; కుక్క సైబీరియాలో; ఎలుక మంగోలియాలో; పిల్లి మెస్పోటో మియాలో; సింహం టాంజీనియాలో; ఏనుగు ఆఫ్రికాలో; ఇలా రకరకాల దేశాల్లో లభ్యమైన తినే వస్తువులు. ఇతర దేశస్తులు మన దేశానికి వచ్చినప్పుడు, మనం ఇతర దేశాలకు వెళ్ళినప్పుడు... ఒకరినొకరు సహకరించు కుంటూ... ఒకరికి ఒకరు ఇచ్చి పుచ్చుకునే ధోరణి వల్ల.. ఇవి ఆ దేశం నుంచి ఈ దేశానికి, ఈ దేశం నుంచి ఆ దేశానికి అన్ని హద్దులు, అవరోధాలు, సంకుచితాలను వదిలిపెట్టి విశ్వవ్యాపిత మయ్యాయి.

**చరిత్రలో...**

**బానిస వ్యవస్థ, సతీ సహగమనం, వితంతు వివాహాలు, స్వాతంత్ర్య సాధన, రాజ్యాంగం అమలు...ఇవన్నీ ఎవరో ఒక్కరే సాధించలేదు...ఐక్యంగా సాధించాము...** అమాటకొస్తే 1857 వరకు చరిత్రలో రాజులకు మధ్య, జాతుల ఘర్షణ, ఒకే మతంలో ఎవరు గొప్ప అని యుద్ధాలు జరిగినట్లు తెలుస్తోంది. కానీ ఎక్కడా ఒక మతం,మరొక మతం మధ్య మతఘర్షణలు జరిగినట్లు సమాచారం లేదు..1857 తరువాతే ఇలా మేము గొప్ప, అని మాట్లాడుకోవడం జరుగుతుంది. ఐక్యతతో కలిసివుంటే తమ దోపిడీ కొనసాగించడం సాధ్యంకాదని నాటి పాలకులు, ఈ దేశంలో మతాల మధ్య ఘర్షణ రగలించే పనిచేసారు. వాస్తవ చరిత్రను వక్రీకరించి ప్రజల మనస్సులను కలుషితం చేసారు. ఆనాడు నాటిన విషబీజాలు నేటికి పెరిగి పెద్దవై మన దేశ ఐక్యతకు భంగం కల్గిస్తున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యత కంటే మనోభావాలు చుట్టూ మనుషుల్ని సమీకరించే పద్ధతి ప్రారంభమైంది. **ఏమైనా ఈ దేశం మనందరి. ఈ దేశంలో ఉన్న ప్రతి వస్తువు తయారీలో అందరి భాగస్వామ్యం ఉంది. ఎవరిదో ఒక్కరిదేఅంటే ఒప్పు కుంటామా..** అందుకనే ఒకరినొకరు సహకరించుకుంటేనే జీవన గమనం సాఫీగా సాగుతుంది. ప్రతి దానిలో మనోభావాలు, మతతత్వాన్ని ముందుకు తెస్తే సమైక్య భారతం ఇబ్బందుల్లో పడుతుంది. ఆలోచించండి. ☯

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

# యుటియఫ్ వేగు చుక్క కావాలి

ప్రొ॥ కె.నాగేశ్వర్



మిత్రులు, నాతో పనిచేసిన రెండు తెలుగు రాష్ట్రాల నాయకత్వం, భారీగా తరలివచ్చిన ఉపాధ్యాయులు, వేదికపై ఉన్న సీనియర్ నాయకత్వం అందరికీ అభినందనలు.

యుటియఫ్‌కు, నాకు 45 యేళ్ళ అనుబంధం ఉంది. మా నాన్నగారు ఒక ఉపాధ్యాయుడు. స్కూల్ టీచర్‌గా ఆయన పనిచేసే రోజుల్లో మా ఇంటికి ఐక్యఉపాధ్యాయ పత్రిక వచ్చేది. ఆ ఐక్యఉపాధ్యాయ పత్రికను మా నాన్నకంటే నేనే ఎక్కువగా చదివేవాడిని. అలా యుటియఫ్‌తో నాకు అవినాభావ సంబంధం ఏర్పడింది. యుటియఫ్ రాష్ట్ర నాయకులతో పోటీపడి యుటియఫ్ సభలకు ఎక్కువగా హాజరు అయ్యాను. ఈ రోజు రాష్ట్రంలో నాకు తెలియని యుటియఫ్ రాష్ట్ర నాయకులు లేరు. నేను తెలియని నాయకులు కూడా లేరు అని గర్వంగా చెప్పుకుంటూ ఈ సంబరాలు పంచుకోవడానికి వచ్చాను.

యుటియఫ్ మద్దతుతో గెలిచిన శాసనమండలి సభ్యులలో ఒకడిని. యుటియఫ్ విలువలతో పెరిగిన ప్రజా జీవిత మనుషుల్లో నేనూ ఒకడిని. అందువల్ల నేను శాసనమండలిలో ఉన్న రోజుల్లో కూడా మా గౌరవం ఇనుమడించడానికి, మమ్మల్ని మండలిలో గౌరవించడానికి మా వెనుక వున్న ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సైన్యం కూడా ఒక కారణం. యుటియఫ్ మద్దతుతో గెలిచిన ఎమ్మెల్సీని అని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది. "ఎక్కడా వీరు రాజీ పడరు, వ్యక్తిగత అవినీతికి పాల్పడరు, నీజాయితీకి మారుపేరుగా ఉంటారు. రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయుల తరపున పోరాడుతారు" అనిపించుకోగలిగాం. మా ప్రవర్తన యుటియఫ్ విశిష్ట సాంప్రదాయాన్ని ప్రతిబింబించింది. కాబట్టి యుటియఫ్ సృష్టించిన ఎమ్మెల్సీలలో నేనూ ఒకడిని అని గర్వంగా చెప్పుకుంటాను. అందువల్ల ఈ సంబరాల సందర్భంగా అందరికీ అభినందనలు.

రాష్ట్ర విభజన సమయంలో అనేక సంఘాలు నిట్టనిలువునా చీలిపోవడం నేను చూసాను. అనేక సంఘాలు అతిగతి లేకుండా గందరగోళంలో వుండిపోయాయి. కాని, అటు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, ఇటు సమైక్యవాద ఉద్యమాలు రెండూ జరుగుతున్న సందర్భంలో కూడా ఒక సూత్రబద్ధ వైఖరికి నిలబడి తన విశిష్టతను కాపాడుకున్న ఏకైక సంఘం యుటియఫ్ ఒక్కటే. అలా ఉండడమే గాదు, ఆ రోజుల్లో అనేక అటుపోట్లు ఎదుర్కొన్నాం. మన సభ్యుల్లో కూడా అనేక ప్రశ్నలు ఎదురయ్యాయి. ఎందుకంటే బయట సమాజం మనపై తీవ్రమైన ఒత్తిడి కలిగించింది. కాని, ఆ ఒడిదుడుకులు ఎదుర్కొని ఒక సూత్రబద్ధ వైఖరికి నిలబడ్డ సంఘం కనుకనే రాష్ట్ర విభజన తర్వాత రెండూ తెలుగు రాష్ట్రాలలో బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించిన సంఘంగా యుటియఫ్ నిలబడింది. ఒకవేళ మిగిలిన సంఘాల మాదిరి గందరగోళంలో మనం కూడా పడివుంటే మన రెండు రాష్ట్రాలలో మనమెక్కడని అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడేది. అందువల్ల యుటియఫ్‌కు ఉన్న ప్రత్యేకత కేవలం ఉపాధ్యాయుల హక్కుల కొరకే కాకుండా ఒక సామాజిక స్పృహ, ఒక సామాజిక చైతన్యం కలిగిన సంఘం. రోజంతా సెమినార్లు పెట్టి ఉపా ధ్యాయులతో విన్పించగలిన సంఘం ఈ గడ్డపై మరొకటి లేదని ఖచ్చితంగా చెప్పగలను. పైరవీలకు, ప్రలోభాలకు, రాజకీయాలకు అతీతంగా; ఒక ఆలోచనా ధోరణికి ప్రతీకగా యుటియఫ్ ఉంటూ వచ్చింది.






యుటియఫ్ జరిపిన అనేక పోరాటాల ఫలితాలు ఈ తరం ఉపాధ్యాయులు వాళ్ళకు తెలియకుండానే అనుభవిస్తున్నారు. శాసనమండలిలో మా గ్రూపు నాయకుడిగా రామిరెడ్డిగారు వ్యవహరించేవారు. ఉపాధ్యాయ ఉద్యమంలో ఎదురీదిన సందర్భాలు, సాధించిన విజయాలు ఆయన చెబుతూ వుంటే చాలా గర్వంగా అనిపించేది. ఒక ఉపాధ్యాయుడిగా, ఉద్యమ నాయకుడిగానే కాదు ఆయన ఏ గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేసారో ఆ గ్రామంలోనే ఒక సంఘ సంస్కర్తగా జీవితాన్ని గడిపారు. రామిరెడ్డిగారు ఒక ఆదర్శ ఉపాధ్యాయుడుగా, సగటు ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడుగా, ఒక ఆదర్శ సమాజానికి దిక్సూచిగా పనిచేస్తూ వచ్చాడు. అలాంటి మహానీయుల సాంప్రదాయాన్ని వరవడిగా అందిపుంచుకున్న సంఘం కనుకనే యుటియఫ్ ఈనాటికి కూడా ఇంత సైద్ధాంతిక బలంతో మనగలుగుతుంది.

ఆ రోజుల్లో ఉపాధ్యాయుడికి హక్కులు లేవు. బ్రతకలేని బడిపంతులు అనే రోజుల్లో, అష్టకష్టాలతో ఉపాధ్యాయుడు జీవితం గడుపుతున్న సమయం నుండి ఇవాళ ఈ రకంగా ఆర్థికంగా, సామాజికంగా ఈ స్థాయికి రాగలిగారంటే యుటియఫ్ చేసిన అనేక పోరాటాల ఫలితమిది. ఇవన్నీ తర్వాతి తరానికి తెలియజెప్పాలి. ఎందుకంటే వాళ్ళకు ఈ త్యాగాలు తెలియవు. ఈ పోరాటాలు తెలియవు. ప్రభుత్వాలు తమంతట తాముగానే ఇచ్చాయి అని అనుకుంటున్నారు. కనుక ఈరోజు ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఈ విధంగా జీవిస్తున్నాడంటే అది సంఘటిత ఉపాధ్యాయ ఉద్యమం సాధించిన ఒక అద్భుతమైన విజయం అనేది వారికి తెలియజెప్పాలి.

యుటియఫ్ 50యేళ్ళ చరిత్ర చూసుకుంటే ఒక అద్భుతమైన సంతృప్తి మనకు మిగులుతుంది. ఒక వెంకటస్వామి, ఒక రామిరెడ్డి, ఒక మైనేని లాంటి గొప్ప నాయకత్వం ఈ సంఘానికి ఉంది. జీవితమంతా ఉపాధ్యాయుల కోసం త్యాగాలు చేసిన నాయకత్వం, రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకు ఉంది. ఒక క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలు, అనేక రకాల అభిప్రాయాలు ఉన్నప్పటికి యుటియఫ్ మౌలిక విధానాలకు కట్టుబడి ఉండే విధంగా వేలాది, లక్షలాది ఉపాధ్యాయులపై ప్రభావం చూపిన చరిత్ర మనది. ఉపాధ్యాయుల జీవితాల్లో నిజమైన మార్పు తెచ్చిన చరిత్ర యుటియఫ్‌ది. కనుక మనం సంతోషపడాలి, గర్వపడాలి. ఈ శుభ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉత్సవాలు జరుపుకోవాలి. కాని, అదే సమయంలో ఇది సంబరాల యుగమేగాదు, ఒక దీక్షా సమయం అని కూడా తెలుసుకోవాలి. యుటియఫ్ ఏ ఆలోచనలకైతే ప్రతినిధిగా సమాజంలో ఉంటూ వచ్చిందో ఆ ఆలోచనల కొరకు దీక్ష పూనవలసి యుంటుంది.

ఒక సామాజిక చైతన్యాన్ని, రాజకీయ చైతన్యాన్ని, సమాజంలో మార్పు కొరకు ఒక పోరాట చైతన్యాన్ని, ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించే ఒక గొప్ప వ్యక్తిగత చైతన్యాన్ని ఈ సంఘం ఉపాధ్యాయ లోకానికి ఇచ్చింది. దీనివల్ల యుటియఫ్ బలపడింది. సంఘటిత ఉద్యమాలకు దారి చూపింది. ఒక డిఇఓ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు యుటియఫ్ నాయకుడు వస్తే గౌరవించే విలువను సంపాదించుకుంది. కాని, రాబోయే కాలంలో వచ్చే సవాలు ఏమంటే ఉపాధ్యాయుడు రాజకీయాలకు దూరమవుతున్నాడు. సంఘ చైతన్యానికి దూరమవుతున్నాడు. సామాజిక స్పృహ, సామాజిక చైతన్యానికి దూరమవుతున్నాడు. ఈ సందర్భంలో ఒక గణిత సూత్రం జ్ఞప్తికి వస్తూంది. జీతాలు పెరుగుతున్నకొద్దీ, చైతన్యం తగ్గుతూ వుంటుంది. జీతం తక్కువ వచ్చినప్పుడు దానిని పెంచుకోవడానికి పోరాడాలి అని ఆలోచిస్తారు. కాని జీతాలు పెరిగినప్పుడు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి, సంపద ఎలా పెంచుకోవాలి, అందుకు ఏమి వ్యాపారం చెయ్యాలి అని ఆలోచిస్తాడు. ఇది వారి తప్పుకాదు. సమాజ ధోరణి.

రామిరెడ్డి, వెంకటస్వామి గార్లు జీవించిన కాలంలో పోలిస్తే ఈనాడు ఉపాధ్యాయుడు సుఖవంతమైన జీవితం అనుభవిస్తున్నాడని ఖచ్చితంగా చెప్పగలం. కాని, ఈ మెరుగైన జీవన ప్రమాణాలు చేస్తున్న చేటు ఏమిటంటే సంఘ చైతన్యానికి సమాజ చైతన్యానికి మనిషి దూరమవుతున్నాడు. ఇది కేవలం ఉపాధ్యాయుల్లో వస్తున్న ధోరణి మాత్రమే కాదు. విద్యార్థుల్లో, యువతలో కూడా ఇదే ధోరణి కల్పిస్తోంది. సమాజంలో అన్ని వర్గాలలో జరుగుతోంది. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలి. అందువల్ల రాబోయే కాలం ఉపాధ్యాయ లోకానికి ఒక ప్రగతిశీల, అభ్యుదయ చైతన్యాన్ని ఇచ్చే సంఘంగా తీర్చి దిద్దుతామనే దీక్ష పూనవలసిన రోజు ఇది. కనుక సవాలు ఎంత తీవ్రమైనదో ఆలోచించాలి. ఈ చైతన్యాన్ని ఎలా తీసుకురావాలో ఆలోచించాలి.

"అధ్యయనం-అధ్యాపనం-పోరాట మార్గం" అని ప్రతీ నాయకుడు చెబుతూ ఉంటారు. కాని ఒక యుటియఫ్ నాయకుడు కార్యకర్తగా "సబ్జెక్టుకు సంబంధించిన పుస్తకం కావచ్చు లేదా సమాజం గురించి కావచ్చు అధ్యాయనం చేయాలి.



ఈ రోజు మన దేశం పేరు "ఇండియా" బదులుగా "భారత్" అని మార్చాలని ఒక పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపైన స్టాఫ్ రూమ్‌లో ఎన్నిసార్లు చర్చించారు? తరగతి గదిలో ఎంతసేపు చర్చ పెట్టారు? పెద్దనోట్ల రద్దు, రైతు చట్టాల గురించి ఎన్నిసార్లు చర్చించారు? ఎన్ని చోట్ల చర్చించారు? ఎందుకంటే ఈ పని ఇంకో సంఘం చేయదు. ఎందుకు చేయరు అంటే వారు ఆ సామాజిక చైతన్యం ఇవ్వడానికి వ్యతిరేకం. సామాజిక చైతన్యాన్ని కల్పిస్తే సభ్యులు వారి సంఘం పాలకుతో పడుతున్న రాజీ ధోరణిని ప్రశ్నిస్తారు. వారి పైరవీలను ప్రశ్నిస్తారు. కాబట్టి ఈ బాధ్యత కేవలం యుటియఫ్ పైనే ఉంది. యుటియఫ్ జండాపైన అధ్యయనం అని వ్రాసుకుంటే సరిపోదు అనేకానేక పరిణామాలు ఎన్ని గంటలు అధ్యయనం చేసాం? ఎన్ని గంటలు చర్చించాం? అన్ని ప్రతీ ఒక్కరూ ప్రశ్నించు కోవాలి.

దేశంలో మనకు తెలియని రాజకీయ చర్చ జరుగుతూంది. మనకు తెలియని వాద, ప్రతివాదనలు జరుగుతున్నాయి. "సనాతన ధర్మం Vs సామాజిక న్యాయం", "భారత దేశం విశ్వగురు", "లౌకిక భారత అనేక భాషలు, అనేక సంస్కృతులు, అనేక సాంప్రదాయాలు, ఆచారాలు, భావాల సమ్మేళనం అనాలా? అనే చర్చ జరుగుతుంది. లేదు "భారత దేశం అంటే ఒకే మతం, ఒకే భాష, ఒకే ఆహార నియమం, ఒకే సంస్కృతి మాత్రమే ఉండాలి అనాలా?" భారతీయ చరిత్రపైన మొదటి నుండి ఈ విధమైన వాదనలు జరుగుతున్నాయి. సాక్షాత్తూ వేదవ్యాసుడు రచించిన మహా భారత గ్రంథాన్నే ఆయన శిష్యుడు ఒకరు ప్రశ్నించాడు. ఇదీ భారత నాగరికత చరిత్ర. భారత దేశంలో అనేకానేక ఆలోచనల ధారలున్నాయి. మధ్వాచార్యులు రచించిన "సర్వధర్మ సంగ్రామం" పుస్తకంలో చార్యాకులు, హేతు వాదులు, భౌతిక వాదులు, నాస్తికులు కూడా భారతీయ తాత్విక వారసత్వ సంపదలో భాగమేనని చెప్పాడు. అంటే ప్రతీ దానిని ప్రశ్నించడం భారతీయ లౌకిక చింతనలో భాగం. కాని ప్రశ్నిస్తే ఈ రోజు దేశ ద్రోహి, ధర్మద్రోహి, మతద్రోహి అంటున్నారు. ఇలాంటి ఆలోచనలు రగులుతున్న ఈ సమయంలో మనమేమి చేయాలి?

ఉపాధ్యాయులుగా మనం ప్రతీరోజు పిల్లలతో "భారత దేశం నా మాతృభూమి – బహు విధమైన నా మాతృదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం" అని ప్రతిజ్ఞ చేయిస్తాం. "పంజాబ్, సింధు.... ద్రావిడ, ఉత్కళ, వంగా" అని జాతీయ గీతం పాడిస్తూ ఉంటాం. ఇంతటి విశాలమైన భారతీయత అనే భావనపైన ఈ రోజు ఒక పెద్ద దాడి జరుగుతూ వుంది. ఈ దాడి పట్ల సగటు ఉపాధ్యా యునిగా మనం మౌనంగా ఉంటే, యుటియఫ్ నాయకునిగా, కార్యకర్తగా మనం ప్రేక్షక పాత్ర వహిస్తే మితవాద, మతభావ ఆలోచనలు ప్రభావం యుటియఫ్ సభ్యుడికి కూడా ఎక్కితే పరిస్థితి ఏమిటి? రాబోయే కాలంలో ఇది యుటియఫ్ సంఘానికి ఎదురయ్యే ఒక పెద్ద సవాలు. ఇప్పటివరకు ఏ ప్రగతిశీల, అభ్యుదయ భావాలకు ప్రతీకగా నిలిచిందో, దానికి భిన్నమైన ప్రగతి నిరోధక భావాలు ఉపా ధ్యాయ లోకాన్ని ఆవరించి నప్పుడు సంఘం ఎలా ముందుకు పోతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

మీరు ఎన్ని పోరాటాలైనా జరపండి. పోరాటాలలో మీతో వుంటారు. కాని, ఆలోచనల్లో మీతో ఉండరు. ఉద్యమాలలో మీతో వుంటారు. కాని తాత్విక చింతనలో మీతో ఉండరు. రాబోయే 50 ఏళ్లలో భౌతిక పరిస్థితులు ఉపాధ్యాయుని మరింతగా మార్చివేస్తాయి. ఫలితంగా ఉపాధ్యాయుని ఆలోచనా సరళి మారిపోతుంది. ఈ ఆలోచనా సరళిలో ప్రగతి కాముక ఆలోచనలు చొప్పించడానికి ఇప్పుడు చేస్తున్న కృషి సరిపోదు. ఒకనాడు ఒక పత్రిక, రెండు పుస్తకాలు తీసుకుని టీచరు కనబడితే చాలు వారికి ఇచ్చి చదవమని చెప్పేవారు. కాని ఇప్పుడు చదివే వారు లేరు. "హార్లిక్స్ త్రాగను – తింటాను" అన్నట్లుగా చూస్తాను, వింటాను అంటున్నాము. కాబట్టి ఏమి చేయాలి? ఒక మొబైల్ ఫోన్‌తో లక్షలాది ఉపాధ్యాయులకు సమాచారం చేరవేసే అవకాశముంది. ఇవాళ ప్రపంచంలో జరుగుతున్న అనేక పరిణామాలపైన జోక్యం చేసుకోవాలి. భారత్ అనే పేరే ఉండాలా? ఇండియా అని ఉండకూడదా? "ఒకే దేశం– ఒకే ఎన్నికలు" విధానం న్యాయమేనా? "హిందీయే భారత దేశంపు ఆత్మ" అని అమిత్‌షా అంటున్నాడు. అంటే తెలుగు భాష ఏమైనా ప్రేతాత్మా? ప్రతీరోజూ ఇలాంటి ఆలోచనల దాడి మనపై జరుగుతన్నప్పుడు ఎంతమంది మీ చేతిలో మొబైల్ ఫోన్ ఉపయోగించి, ఇలాంటి ఆధిపత్య ఆలోచనలకు వ్యతిరేకమైన, ప్రత్యామ్నాయమైన ఆలోచనలు ప్రచారం చేసారో ఒక్కసారి గుండెలపై చేయివేసుకొని ఆలోచించండి. ఈ పనికి సంఘం, నాయకత్వమే పిలుపు ఇవ్వాల్సిన పనిలేదు. ఒక యుటియఫ్ సభ్యునిగా, ఒక అభ్యుదయ ఉపాధ్యాయ ఉద్యమ వారసత్వం పుచ్చుకున్న నాయకునిగా ఆ పని చేయాలి.

రాబోయే కాలం ఒక పెద్ద ఆలోచనల పోరాటం జరపాల్సిన కాలం. సవాలు ఎంత పెద్దదో అంతకు వందరెట్లు అవకాశం పెద్ద ఉంది. దీనికి భాష్యం కావాలి. చైతన్యం కావాలి. మనం చదవాలి – జనాన్ని చదివించాలి. అర్థం చేయించాలి. ఈ కర్తవ్య దీక్షను స్వర్ణోత్సవ సంబరాలు సందర్భంగా తీసుకోవాలి. ఇప్పటికీ మనం ఆ పనిచేయకపోతే "ఆక్సిజన్ లేని అక్వేరియాంలో చేప" మాదిరిగా మారిపోతాం. ఆలోచన అనే ఆక్సిజన్ తగ్గిపోతున్నప్పుడు మన సంఘం కూడా చేపలా గిలగిల కొట్టుకుంటుంది. కనుక ఆలోచనల పోరాటాన్ని పెంచాలి.

శత జయంతి జరిగే నాటికి మనం ఎవరూ ఉండకపోవచ్చు. కాని మన తర్వాత తరాలు మనల్ని చూసి గర్వపడాలి. "మా పూర్వతరం ఆనాటి యుటియఫ్ నాయకులు చేసిన త్యాగాలు, పోరాటాల వల్ల ఈ రోజు మనం ఇంతముదుకు కూర్చొని మాట్లాడుకోగలుగుతున్నాం. శతజయంతి ఉత్సవాలు జరుపుకో గలుగుతున్నాం" అంటూ మనందరికీ నివాళి ఇచ్చే పరిస్థితి రావాలి. మనతో ఈ సంబరాలు ముగియడం కాదు. మనతో ఈ సంబరాలు మొదలు కావాలి.

ఈనాడు పోరాటాలకు అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఒక మీటింగు పెట్టుకోవాలన్నా, కనీసం హాలులో మీటింగ్ పెట్టుకోవాలన్నా పోలీస్ పర్మిషన్ కావాలంట. భవిష్యత్‌లో ఒక దాంపత్య జీవితం గడపాలన్నా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లెటర్ ఇచ్చి పర్మిషన్ అడగాలి. ఈ 15 రోజుల పాటు మీరు దాంపత్య జీవితం గడపండి" అని పర్మిషన్ ఇస్తే ఆ కాలమే గడపాలి. ఆఖరుకు మన ఇంట్లో మనం కూర్చొని మాట్లాడుకోవాలన్నా పర్మిషన్ తీసుకోవలసి వస్తుంది. ఆ రకమైన పరిస్థితులు భవిష్యత్‌లో వస్తాయి. ప్రజాస్వామిక హక్కులపైన, ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలపైన పాలకుల దాడి రోజు రోజుకూ పెరుగుతున్న కాలంలో మనమున్నాం. ఇవాళ ఒక వ్యక్తి గుజరాత్‌లో ట్వీట్ చేస్తే అస్సాం పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారు. ఒక వ్యక్తి కార్టూన్ వేస్తే అరెస్టు చేస్తున్నారు. ట్విట్టర్‌లో పోస్ట్ చేసే దేశద్రోహం కేసు పెడుతున్నారు. ఈ రకమైన పరిస్థితుల్లో మనమేమి చేయాలి. సంఘటితంగా పోరాడదామంటే కలిసివచ్చే వారు లేరు. పోరాటం కాదు ఏదైనా పైరవీ చేసి సాధించపెట్టండి అనే ధోరణి పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక బలమైన నిర్మాణ, క్రమ శిక్షణతో ముందుకు వెళ్ళాల్సి ఉంటుంది.

ఈ రోజు మనమందరం ఈ రకంగా ఆలోచించగలుగుతున్నాం, పోరాడుతున్నామంటే యుటియఫ్ సంఘ నిర్మాణ బలమే కారణం. ఆ బలమే మమ్మల్ని చట్ట సభలకు ఎమ్మెల్సీలుగా పంపించింది. దాని క్రమశిక్షణకు కట్టుబడే చట్ట సభల్లో వ్యవహరించాం. ఈ రోజు ప్రజల్లో అసహనం, అసంతృప్తి పెరుగుతున్నాయి. నూతన తరంలో ప్రశ్నించే ధోరణి పెరుగుతోంది. నూతన తరానికి సరైన చైతన్యం ఇవ్వగలిగితే ఖచ్చితంగా పోరాట శక్తి పెరుగుతుంది. దీనికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. కాబట్టి బలమైన నిర్మాణం మనకు ఉండాలి.

ఆ రకమైన బలమైన నిర్మాణం లేకపోతే రాబోయే కాలంలో సంఘటితమయ్యే హక్కుపైన కూడా దాడి జరుగుతుంది. ఆ దాడి రోజుకూ పెరుగుతుంది. నిరసన తెలిపే హక్కు కూడా కోల్పోతాం. అందరినీ ఐక్యంగా కాకుండా కులం చిచ్చుతో, మతం చిచ్చుతో, భావాల చిచ్చుతో, ప్రాంతాల చిచ్చుతో అనైక్యం చేసే ధోరణులు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఒక బలమైన క్రమశిక్షణ నిర్మాణం కలిగిన సంఘంగా యుటియఫ్‌ను నిలబెట్టగలిగితే రాబోయే కాలానికి వేగుచుక్కలవుతాం.

# యుటియఫ్ స్వర్ణోత్సవ గీతం

**– తెలకపల్లి రవి**

ఉపాధ్యాయులకు వూపిరి నీవే
ఉద్యమాలకు వూతం నీవే
హక్కులు పోరుకు చుక్కవు నీవే
ఆశయాలకూ రూపం నీవే

యుటియఫ్ యుటియఫ్
జిందాబాద్ యుటియఫ్

అర్ధశతాబ్ది ఘనతవు నీవే
ఆదర్శాల బాటపు నీవే
అధ్యాపనకు దీపం నీవే
ఆచరణకు దిక్సూచివి నీవే యుటియఫ్

చెదిరిపోయిన సంఘాలన్నీ
చేర్చి కట్టిన వేదిక నీవే
ఐక్యసమరమే మార్గం అంటూ
ముందుకు నడిపిన సారథి నీవే యుటియఫ్

చెన్నుపాటి లక్ష్మయ్య పునాది
రామిరెడ్డి మైనేని ఏవిఎస్
నేతలందరి త్యాగ ఫలితమూ
కార్యకర్తల దీక్షా ఫలమూ యుటియఫ్

విద్యార్థులు మా కంటివెలుగులు
విజ్ఞాన వికాసం చైతన్యకారం
విధానాలను చక్కదిద్దుతూ
విధి నిర్వహణకు అంకితమవుతాం యుటియఫ్

ప్రజాస్వామ్యమూ లౌకితత్వం
సమతా నవతా మానవత్తమూ
చదువులన్నిటి సారం సత్యం
చైతన్య ప్రేరణం ఈ ప్రస్థానం యుటియఫ్

పాలకవర్గపు హుకుందార్లకు
కులమత శక్తుల కుతంత్రాలకూ
కలలోనైనా తలవంచములే
కర్తవ్యాన్ని మరచిపోములే యుటియఫ్

# నిత్య చైతన్యశీలి నాగటి నారాయణ



నాగటి నారాయణ 4 డిసెంబర్ 1956న ఖమ్మం జిల్లా బోనకల్ మండలం పెద్దబీరవల్లిలో నిరుపేద దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించారు. గ్రామంలో బలంగా ఉన్న వామపక్ష రాజకీయాలతో ప్రభావితమయ్యారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐలలో చురుకుగా పనిచేశారు. 1980 అక్టోబర్ 30న గిరిజన సంక్షేమ శాఖలో ఎస్జీటీ ఉపాధ్యాయుడుగా చేరారు. విద్యార్థి ఉద్యమం ఇచ్చిన చైతన్యంతో గిరిజన సంక్షేమ శాఖలోని అధికారుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించారు, ఎదిరించారు. యుటిఎఫ్ నాయకునిగా ఎదిగారు.

1986 నుండి 93 వరకు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేశారు. 1993 నుండి 1996 వరకు జిల్లా అధ్యక్షుడు, 1997 లో జిల్లా ప్రధాన కార్యదర్శి. 1998లో జిల్లా కోశాధికారి బాధ్యతలు నిర్వహించారు. 1998 చివర్లో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర కేంద్రానికి వచ్చారు. 1999లో రాష్ట్ర సహాధ్యక్షుడుగా, 2000 జనవరిలో ప్రధానకార్యదర్శిగా కా.ఎన్ నారాయణ ఎన్నికయ్యారు. ఆయన నేతృత్వంలో జరిగిన 2003 డిసెంబర్‌లో రాష్ట్ర 9వ మహాసభలు, 2005 డిసెంబర్‌లో ఎస్టీఎఫ్ఐ అఖిల భారత 3వ మహాసభలు యుటిఎఫ్ ఉద్యమాన్ని మరోమలుపు తిప్పాయి. రాష్ట్ర వ్యాప్తంగా సంఘ ప్రతిష్టను పెంచాయి.

**నిత్య చైతన్యశీలి నాగటి నారాయణ**

ఎస్సీ, ఎస్టీ, బిసి, డిసేబుల్డ్ బ్యాక్‌లాగ్ ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం 2002లో ఎంపికైన అన్ ట్రైన్డ్ అభ్యర్థులను మూడేళ్ళలో శిక్షణ పొంది వస్తే అప్రంటీస్ టీచర్ గా నియమిస్తామని ప్రభుత్వం విధించిన నిబంధనకు వ్యతిరేకంగా ఎంపికైన అభ్యర్థులను సమీకరించి యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ప్రారంభించిన పోరాటాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉధృతంగా నిర్వహించిన ఫలితంగా 9 వేలమంది ఎస్సీ, ఎస్టీ, బిసి, పిహెచ్ సి అభ్యర్థులను స్పెషల్ విద్యావాలంటీర్లుగా నియ మించి, దూరవిద్యా విధానంలో ప్రభుత్వమే అందరికీ శిక్షణ ఇచ్చింది. శిక్షణా కాలానికి ఫీజుల మాఫీ, అప్రంటీస్ స్టైఫండ్ చెల్లింపు, శిక్షణా కాలాన్ని అప్రంటీస్ గా పరిగణించి, పూర్తైన వెంటనే రెగ్యులర్ ఎస్జీటీగా నియమించటం, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, శిక్షణా కాలాన్ని పెన్షన్ కు లెక్కించి పాత పెన్షన్ వర్తింపు వంటి మహత్తర విజయాలు నారాయణ నేతృత్వంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ దశాబ్దంపాటు నిర్వహించిన నిరంతర ఉద్యమాలద్వారా సాకారమైనాయి. స్పెషల్ వివి బ్యాచ్ ఉపాధ్యాయులు పలువురు ఈరోజు యుటిఎఫ్ నాయకత్వ స్థానాల్లో ఉన్నారు. 2003, 2005, 2008 DSCల ద్వారా ఎంపికైన ఉపాధ్యాయుల నియామకాల్లో జాప్యానికి నిరసనగా ఉధృతమైన పోరాటాలు నిర్వహించి నియామకాలు సాధించుకున్నాం. ఏకీకృత సర్వీసు నిబంధనలు, అప్రంటీస్ సర్వీసు కు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, అప్రంటీస్ విధానం రద్దు కోసం యుటిఎఫ్ స్వతంత్రంగా, ఐక్య వేదికలు యుయస్పీఎస్, జాక్టో ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఎపి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, వర్కర్ల జెఎసి కోచైర్మన్ గా పిఆర్సీ సాధనకు జరిగిన ఆందోళనలు, చర్చల్లో నారాయణ క్రియాశీలకంగా వ్యవహరించారు.

శాసనమండలి పునరుద్ధరణ సందర్భంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటుహక్కు కావాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమం నిర్వహించారు. 2007లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. యుటిఎఫ్ మద్దతుతో ఏడుగురు ఉద్యమ అభ్యర్థులు (3 ఉపాధ్యాయ, 4 గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ఆందోళనా, పోరాటాలకు పిలుపులిచ్చి నాయకత్వం వహించారు. పోరాటాల్లో ముందుండి మిలిటెన్సీని ప్రదర్శించారు.

2012 సెప్టెంబర్ 6 నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెవిఎస్ లక్ష్మణరావు, వై శ్రీనివాసులు రెడ్డితో కలిసి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి 13 వరకు ఎనిమిది రోజులు కొనసాగించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పోలీసులు అరెస్టు చేసి గాంధీ హాస్పిటల్ కు తరలించి బలవంతంగా దీక్ష విరమింపజేశారు. తత్ఫలితంగా 2012 డిఎస్సీ నుండి అప్రంటీస్ వ్యవస్థ రద్దు చేయబడింది.

ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లతో జెఎసి ఆధ్వర్యంలో చర్చలు జరిపి మెరుగైన ఐఆర్, ఫిట్మెంట్ సాధించటంలో కో చైర్మన్ గా నారాయణ కీలక పాత్ర పోషించారు.

2013 నుండి ఉమ్మడి రాష్ట్రంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షుడుగా, తెలంగాణ ఏర్పడినతర్వాత తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ కు 2014 డిసెంబర్ వరకు గౌరవాధ్యక్షుడుగా ఉన్నారు. 2014 అక్టోబర్ నుండి 2017 వరకు వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రికకు తొలి ప్రధాన సంపాదకులుగా బాధ్యతలు నిర్వహించారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (STFI) జాతీయ ఉపాధ్యక్షునిగా 2005 డిసెంబర్ నుండి 2018 మే వరకు బాధ్యతలు నిర్వహించారు. నేషనల్ కరిక్యులం ఫ్రేమ్ వర్క్, విద్యాహక్కు చట్టం, ఎన్ఈపి తదితర జాతీయ స్థాయిలో విద్యావిధానం లో వచ్చిన మార్పులు అధ్యయనం చేసి స్పందించటంలో, కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యాలు చేయటంలోనూ, జాతీయ పెన్షన్ విధానం (NPS/ CPS)కి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటాల రూపకల్పనలో ఎస్టీఎఫ్ఐ కమిటీల్లో జరిగే చర్చల్లో నారాయణ చురుకుగా పాల్గొనేవారు. విజయవాడలో, బెంగళూరులో ఎస్టీఎఫ్ఐ జాతీయ మహిళా సదస్సుల నిర్వహణలో క్రియాశీల పాత్ర పోషించారు. 2017 తర్వాత తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ స్థాపించి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. న్యాయ పోరాటం ద్వారా చెప్పుకోదగ్గ విజయాన్ని సాధించారు.

సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ స్టడీస్ అండ్ సర్వీసెస్ (SESS) ఏర్పాటు చేసి విద్యారంగం పోకడలపై నిరంతరం అధ్యయనం చేసి అవసరమైన సందర్భంలో స్పందించేవారు.

ప్రభుత్వ విద్య అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన నారాయణ 2022 అక్టోబర్ 10వ తేదీన హఠాత్తుగా మనలను వీడిపోయారు.

అట్టడుగు వర్గాల నుండి సంఘంలో అత్యున్నత నాయకత్వ స్థాయికి ఎదగడం ద్వారా యుటిఎఫ్ లో సామాజిక న్యాయానికి ఉన్న సముచిత స్థానాన్ని నారాయణ నిరూపించారు. నేను 1989 లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన నాటినుండి మరణించే వరకు నిత్యచైతన్యశీలిగా వ్యవహరిస్తూ యుటియఫ్‌ను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో నారాయణ పాత్ర మరువలేనిది.

**జోహార్ కామ్రేడ్ నారాయణా.... నీకు జోహార్లు**

# యుటియఫ్ ప్రాతినిధ్యాలు

**పాఠశాల విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ నెలలో పాఠశాల విద్యాశాఖ మంత్రి, అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో పలు ప్రాతినిధ్యాలు చేయటం జరిగింది.**

**12.09.2023**

రాష్ట్రంలో విద్యాశాఖలోని ఉపాధ్యాయులకు ఆగష్టు నెల జీతాలు నేటికీ అందరికి చెల్లించబడలేదు. సిఎఫ్ఎంఎస్‌లో ఇప్పటికీ 25వేలమంది ఉపాధ్యాయులకు సమస్య పరిష్కారం కాలేదు. ఇవికాక ఉద్యోగులు, పెన్షనర్లకు ఆగస్టు నెల జీతాలు, పెన్షన్లు 60 శాతం పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. సకాలంలో జీతాలు రాకపోవడం వల్ల కుటుంబ పోషణ, బ్యాంకు లోన్స్ ఈఎంఐల చెల్లింపు, వైద్యానికి, నిత్యవసరాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుచున్నవి.

జిఒ ఎంఎస్ నం. 47 ప్రకారం జూన్ నెలలో బదిలీలు కాబడిన సుమారు 15వేలమంది ఉపాధ్యాయులకు సాంకేతిక సమస్యల పేరుతో నేటికీ జూన్, జూలై నెలల జీతాల బిల్లులు సబ్మిషన్ జరగలేదు. సిఎఫ్ఎంఎస్ వారు సమస్యను పరిష్కారం చేయడంలో తాత్సారం జరుగుతున్నది. ఆగస్టు 14 తర్వాత జూన్, జూలై నెలలకు సంబంధించిన జీతాల బిల్లులను సప్లమెంటరీ విధానంలో సమర్పించడం జరుగును. వారికి బిల్స్ క్లైమ్ చేయగానే వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాము.

అదే విధంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకొను బిల్లులను సమర్పించి రెండు సంవత్సరములు పైగా గడిచినది. నేటికీ అమౌంట్ క్రెడిట్ కాలేదు. పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, క్లెయిమ్స్, లోన్స్ సెప్టెంబర్ రెండో వారంలో మంజూరు చేస్తామని సిఎస్ గారి ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో తెలిపి ఉన్నారు.

కావున ఉపాధ్యాయులు ఉద్యోగులు పెన్షనర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, పిఎఫ్ ఏపీజిఎల్ఐ లోన్స్, క్లెయిమ్స్‌ను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శికి ది.12.09.2023న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**26.09.2023**

ఉపాధ్యాయులకు కేడర్ స్ట్రంత్ అప్‌డేట్ చేయడం వల్ల నూతనంగా పొజిషన్ ఐడిలు కేటాయింపు చేసియున్నారు. కాని సుమారు 6వేలమంది ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడిలు క్రియేట్ అయినప్పటి కీ పనిచేస్తున్న పాఠశాల యొక్క డిడిఓకి మ్యాపింగ్ జరిగి యుండలేదు.

దీనివల్ల సదరు ఉపాధ్యాయులకు కొద్దిమందికి గత మూడు నెలలుగా, ఆగష్టు నెల జీతం మరికొద్ది మంది ఉపాధ్యాయులకు జీతాలు రాలేదు. పొజిషన్ ఐడిలు మ్యాపింగ్ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఈ జాప్యాన్ని నివారించి వెంటనే ఉపాధ్యా యులకు పొజిషన్ ఐడిలు మ్యాపింగ్ చేయవలసినదిగా కోరుతూ సిఎఫ్ఎంఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి ది.26.09. 2023న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# స్వర్ణోత్సవ ప్రస్థానం

**- చైతన్య ప్రసాద్**

**పల్లవి :** స్వర్ణోత్సవ సంబరాలు– అర్ణవమై ఉప్పొంగ
ఎత్తిన పిడికిళ్ల శక్తి–పాలకులకు మత్తు దించ

**అనుపల్లవి :** కదిలింది ఐక్య ఉపాధ్యాయ సంఘమూ!
సమైక్య సమరశీల పోరే– మనకు విజయమూ!

**చరణం–1 :** ఎందరోనాయకుల–త్యాగాల ఫలితంగా
ఉపాధ్యాయ ఉద్యమాల– దిక్సూచిగ నిలిచింది!
'అధ్యయనం–అధ్యాపకం– సామాజిక స్పృహ' అంటూ
నిరతం ఉత్తేజ మిచ్చి–చైతన్యం చేస్తోంది!
(కదిలిందీ)

**చరణం–2 :** అందరికీ నాణ్యమైన– సమవిద్య కావాలని
ప్రభుత్వ విద్యారంగ–పరిరక్షణ ధ్యేయంగా
సామాజిక న్యాయానికి– సమరాలకు దన్నుగా
ఉపాధ్యాయుల సంక్షేమం– కాపాడగ ముందుంది!

**చరణం–3 :** ప్రాథమిక విద్యను–ప్రాథమిక హక్కుగా
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు– విద్యను తమ బాధ్యతగా
అణచబడిన వర్గాలకు– అవకాశాలందించే
ప్రభుత్వ రంగ విద్యను– పరిరక్షించగ పోరాడుతూ!

**చరణం–4 :** LPG ప్రభావంతో– అసమానత లవతరించే
NEP-2020తో–వ్యాపార విద్య తెరలేచే
కేంద్రీకర,వ్యాపార–కాషాయీకర కుట్రలను
నికరంగా ఎదిరిస్తూ–నిలువున పాతెయ్యమంటూ!

**చరణం–5 :** విశ్రాంత ఉద్యోగుల – సామాజిక భద్రతకై
OPS పొందినట్టి – ఉపాధ్యాయ, ఉద్యోగులకు
సంస్కరణల ఫలితంగా – CPS భారమైతే
అంతకన్నా ప్రమాదం – GPS అమలొద్దంటూ!

**చరణం–6 :** రీగ్రూపింగ్ స్కేల్స్–కౌన్సిలింగ్ విధానం
డీఎస్సీ నియామకాలు– అప్రెంటిస్ రద్దులు
సోషల్ ఇంక్రిమెంట్లు–మన ఉద్యమాల ఫలితాలే
సవాళ్లను ఎదుర్కొంటూ– సాగిద్దాం ప్రస్థానం!!

# స్వర్ణోత్సవ వేడుకలలో సీనియర్లకు సత్కారాలు


శ్రీ టి.అంజిరెడ్డి


శ్రీ పి.కృష్ణమూర్తి


శ్రీ కె.జోజయ్య


శ్రీ బి.మోహనరావు


శ్రీ ఎన్.కృష్ణయ్య


శ్రీ ఎం.వెంకటేశ్వరరెడ్డి


శ్రీ జి.చిట్టిబాబు


శ్రీ ఎం.నరహరి


శ్రీ బి.నాగేశ్వరరావు


శ్రీ ఎస్.జియావుద్దీన్


శ్రీమతి ఎం.సంయుక్త


శ్రీమతి ఎస్.జయప్రభ


శ్రీ కె.ఎస్.వి.దుర్గారావు


శ్రీ ఎన్.రమణయ్యశాస్త్రి


శ్రీ పి.మాణిక్ రెడ్డి

# స్వర్ణోత్సవ వేడుకలలో సీనియర్లకు సత్కారాలు


శ్రీ ఎన్.నర్సింహుడు


శ్రీ ఎన్.తాండవకృష్ణ


శ్రీ కె.సంజీవరెడ్డి


శ్రీ ఎ.ఇజ్రాయల్ రాజు


శ్రీ జి.శేషయ్య


శ్రీ డి.మస్తానరావు


శ్రీ కె.సత్తిరాజు


శ్రీ ఎ.చెన్నకేశవరెడ్డి


శ్రీ జి.ప్రభుదాసు


శ్రీ కె.జంగయ్య


శ్రీ సిహెచ్.రవి








శ్రీ కె.పరంధామయ్య

# స్వర్ణోత్సవ వేడుకలలో ప్రసంగాలు



























UTF


UTF
అమరవీరులకు జోహార్ !


అమరవీరులక




క్టోబర్
1


లకు జోహార్




2023
అక్టోబర్
1
కలు




UTF
లకు జోహార్


UTF



# స్వర్ణోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు

















# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయిని 25 సం॥ల సర్వీసు చేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు దరఖాస్తు చేసారు. ఆమెకు ఇంకా 2 సం॥ల 5 నెలల సర్వీసు ఉంది. ఆమెకు పెన్షన్ లెక్కించేటప్పుడు వెయిటేజీ ఎంత కలుపుతారు.

– **కృష్ణం నాయుడు,** విజయనగరం

**జవాబు** : స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసేవారే విషయంలో ఇంకా చేయవలసి ఉన్న సర్వీసును 5 సం॥లకు మించకుండా వెయిటేజీ ఇస్తారు. ఆమెకు 2 సం॥ల 5 నెలలు వెయిటేజీగా ఇస్తారు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు జూలై 19వ తేదీన ఉద్యోగంలో చేరారు. 2 సం॥ల తదుపరి 40 రోజులు జీత నష్టపు సెలవు పెట్టారు. ఇంక్రిమెంట్ పోస్ట్‌పోన్‌మెంట్ ఏ తేదీ నుండి చేయాలి?

– **రవి,** అమర్తలూరు

**జవాబు** : ఆయన ఉద్యోగంలో చేరిన తేదీతో నిమిత్తం లేకుండా జీత నష్టపు సెలవు వలన వాయిదా వేయవలసిన ఇంక్రిమెంట్‌ను 1వ తేదీనుండే లెక్కించాలి. ఆయన 40 రోజులు జీత నష్టపు సెలవు పెట్టారు కాబట్టి జూలై 1 నుండి 40 రోజులు వాయిదా వేస్తే ఆగష్టు 9వ తేదీకి పూర్తి అవుతుంది. నెల మధ్యలో ఇంక్రిమెంట్ ఉండదు కాబట్టి ఆగష్టు 1 నుండే ఇంక్రిమెంట్ ఇవ్వవలసి ఉంటుంది.

**ప్రశ్న** : దసరా సెలవులకు ముందు రోజు, పాఠశాల తిరిగి ప్రారంభమయ్యే రోజు 2 రోజులు పాఠశాలకు తప్పనిసరిగా హాజరవ్వాలా? లేదా ఏదో ఒకరోజు హాజరైతే సరిపోతుందా?

– **హనుమంతరావు,** విజయవాడ

**జవాబు** : టెర్మినల్ సెలవలకు రెండు రోజులు తప్పనిసరిగా హాజరు కావలసి ఉంది. ప్రిఫిక్స్, సఫిక్స్ వర్తించవు.

**ప్రశ్న** : చైల్డ్‌కేర్ లీవు సర్వీసు మొత్తం ఎప్పుడైనా వాడుకోవచ్చు అంటున్నారు. వాస్తవమేనా?

– **రాము,** విజయనగరం

**జవాబు** : చైల్డ్‌కేర్ లీవు పెంపుదల చేసిన జిఓ ఎంఎస్ నం. 33 ఆర్థిక; తేదీ. 08. 03. 2022నందు జిఓ ఎంఎస్ నం. 132 ఆర్థిక; తేదీ. 06. 07. 2018నందలి నిబంధనలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అంటే పిల్లలకు 18 సం॥లు వయస్సు వరకు (డిజేబుల్డ్ అయితే 22 సం॥ల వరకు) వినియోగించుకోవచ్చు.

**ప్రశ్న** : ఒక కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగికి, శాఖాపరమైన పరీక్షలు ఉత్తీర్ణత కానందు వలన 24 సం॥ల స్కేలు మంజూరు కాలేదు. అతను 30 సం॥ల సర్వీసు పూర్తి చేసారు. ఆయనకు 30 సం॥ల ఇంక్రిమెంట్ ఇవ్వవచ్చా?

– **వాసు,** గుంటూరు

**జవాబు** : జిఓ ఎంఎస్ నం. 1 ఆర్థిక; తేదీ. 17. 01. 2022నందు 30 సం॥ల సర్వీసు నిండిన ఉద్యోగికి 24 సం॥ల స్కేలులోనే ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని పేర్కొనడం జరిగింది. కావున మీరు పేర్కొన్న ఉద్యోగికి 24 సం॥ల స్కేలు మంజూరు కాబనందున, ఆయనకు 30 సం॥ల ఇంక్రిమెంట్ వర్తించే అవకాశమే లేదు.

**ప్రశ్న** : ఒక ఉద్యోగి విదేశాలకు వెళ్ళి 6 నెలలు అర్ధజీతపు సెలవులో ఉన్నారు. ఈ ఆరు నెలల మధ్య కాలంలో ఆయనకు ఇంక్రిమెంట్ ఉన్నందున, ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని దరఖాస్తు చేయగా ఆర్థిక లాభం చేరిన తేదీ నుండి మాత్రమే ఇస్తామని అధికారులు చెబుతున్నారు. సరియైనదేనా?

– **శ్రీకృష్ణ,** నెల్లూరు

**జవాబు** : సరియైనదే. సెలవు కాలపు జీతము అంటే సెలవు ముందు రోజు వర్తించే వేతనము ప్రకారమే సెలవు కాలానికి చెల్లిస్తారు. అందువలన సెలవు మధ్యలో ఇంక్రిమెంట్ వచ్చినప్పుడు విధులలో చేరిన తేదీ నుండి మాత్రమే ఆర్థిక లాభం వర్తిస్తుంది. ☯

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002.
ఇ-మెయిల్ :**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**– సంపాదకవర్గం**

# యుటియఫ్ స్వర్ణోత్సవ గీతం

- కె.దేవేంద్ర

**పల్లవి** : ప్రతి అడుగు సాహసమే
అనుకణం సమరమే
నీతి – నిజాయితీల కలగలపుల సంగమం
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ సంఘ నిర్మాణం

స్వర్ణోత్సవ సంబరం
తాకుతోంది అంబరం
మేను పులకరించేలా
నినదిద్దం అందరం
జిందాబాద్... జిందాబాద్ యుటియఫ్ జిందాబాద్
త్యాగధనులు అమరులకు జోహర్లు ... జోహార్లు

**చరణం-1 :** చీలికలు, పేలికలై దిక్కులేక ఉన్నవేళ
చెన్నుపాటి లక్ష్మయ్య అయినాడు పెద్దదిక్కు
కాళ్ళకు బలపంకట్టి తిరిగినాడు వాడ వాడ
విచ్ఛిన్నం, నిర్బంధం ఎదుర్కొంటూ దీక్షతోడ

ప్రతి అడుగు సాహసమే
అనుక్షణం సమరమే
త్యాగాలే పతాకంగా
మార్చే చరిత గమనమే
అప్పారి – మైనేని – రామిరెడ్డి జోహర్లు ... జోహర్లు
మహనుభావులెందరో అందరికి వందనాలు

**చరణం-2 :** బతకలేక బడిపంతులు అన్నమాట మార్చింది
ఉపాధ్యాయుడన్నమాట గౌరవం నిలిపింది
యాజమాన్యాలెపుడు యాజమానులు కారంటు
ఆత్మగౌరవంతోటి యుటియఫ్ గెలిచింది

నీతి నిజాయితీల కలగలపుల సంగమం
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ సంఘ నిర్మాణం
జిందాబాద్...జిందాబాద్ యుటియఫ్ జిందాబాద్
త్యాగధనులు అమరులకు జోహర్లు....జోహర్లు

**చరణం-3 :** లంచాలు – పైరవీలు జలగలుగా పట్టుకుంటే
పదవులకై నాయకులు దిశజారుతూపోతుంటే
ప్రలోభాల తాయిలాలు పాచికలుగా చేసుకుంటే
ఆవకాశవాదుల్ని ఎదుర్కొంటూ – ఎండగడుతు
"నీతి – నిజాయితీ"

**చరణం-4 :** ప్రభుత్వాలు ఎన్నిమారిన – విధానాలు ఎన్నివచ్చిన
పాలకులకు లొంగలేదని కక్షకట్టి వేధించిన
నిరసనపై పోలీస్ లాఠి కర్కసంగ నర్తించిన
వెన్నుచూపని ధీరత్వం – పోరాటాల వీరత్వం
"నీతి – నిజాయితీ"

**చరణం-5 :** అధ్యయనం – ఆధ్యాపనం – సామాజిక విశ్లేషణం
శాస్త్రీయత దీర్ఘదృష్టితారిద్యమ పరిశోధించడం
కుల మతల విభజన లేఖలు తాకకుంటే అడ్డగించటం
మానవత్వ పరిమళమై దిశంతాల వ్యాపించటం
"నీతి – నిజాయితీ"

**చరణం-6 :** ఉపాధ్యాయ నియామకాలు – ఎండమావులౌతుంటే
ప్రభుత్వ బాటలన్ని కూడ కుదించుకుని పోతుంటే
వసతులకు కత్తిరవేస్తూ – సవితి తల్లిగా పోతుంటే
విద్యహక్కు పరిరక్షణకై సమర శంఖాన్ని పూరిస్తూ

ప్రతి అడుగు సాహసమే
ప్రతి క్షణం సమరమే
యుటియఫ్ పతాకమంటే
ఉపాధ్యాయ విప్లవ పథమే

నీతినిజాయితీల కలగలుపుల సంగమం
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ సంఘ నిర్మాణం

స్వర్ణోత్సవ సంబరం
తాకుతోంది అంబరం
మేను పులకరించేలా
నినదిద్దాం అందరం

జిందాబాద్ – జిందాబాద్ యుటియఫ్ జిందాబాద్
త్యాగధనులు అమరులకు జోహర్లు ... జోహర్లు

# స్వర్ణోత్సవ ప్రచార యాత్ర

**విజయనగరం**

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమైన యుటియఫ్ స్వర్ణోత్సవ ప్రచార యాత్ర సెప్టెంబర్ 22 మధ్యాహ్నం బొబ్బిలి చేరుకుంది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఎస్.మురళీమోహనరావులకు స్వాగతం పలికిన అనంతరం బొబ్బిలి మండల పరిషత్ ఆవరణలో నిర్మించిన జెండా దిమ్మె వద్ద యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు వి.ప్రసన్నకుమార్ అధ్యక్షతన యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పతాకావిష్కరణ చేసారు.

అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ యుటియఫ్ యొక్క చరిత్ర, స్వర్ణోత్సవాల విజయవంతం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు భవిష్యత్ నిర్దేశాలు చేయుటకు అక్టోబర్ 1న విజయవాడలో సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఎస్.మురళీ మోహనరావు, రెడ్డి మోహన్‌రావులు, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, జెఆర్‌సి పట్నాయక్‌లు మాట్లాడారు.

బొబ్బిలి నుండి 60 బైక్‌లతో జాతాలో బయలుదేరి రామ భద్రపురం, దత్తిరాజేరు, బొబ్బిలి, బాడంగి సాయంత్రం గజపతి నగరం చేరుకుంది. గజపతినగరంలో నిర్మించిన జెండా దిమ్మె వద్ద జిల్లా కోశాధికారి సిహెచ్.భాస్కరరావు అధ్యక్షతన, పతాకావిష్కరణ సీనియర్ నాయకులు పి.లక్ష్మణ చేసారు.

సెప్టెంబర్ 22న సాయంత్రం 6 గంటలకు ప్రచార జాతా విజయ నగరం కలక్టరేట్‌కి చేరుకుంది. గజపతినగరం నుండి కలక్టరేట్ వరకు గజపతి నగరం గంట్యాడ, దత్తిరాజేరు, బొండుపల్లి ఉపాధ్యా యులు బైక్‌లు, కార్లతో యాత్రలో పాల్గొన్నారు.

విజయనగరంలో జరిగిన సతాకావిష్కరణ సభ జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. సీనియర్ నాయకులు పతాకావిష్కరణ డి.రామం చేసారు. పతాకావిష్కరణ అనంతరం యుటియఫ్ లక్ష్యాలు, సాధించిన విజయాలు, భవిష్యత్ కర్తవ్యాలపై రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఆర్.మోహనరావు, జిల్లా అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్, విజయనగరం సీనియర్ నాయకులు సిహెచ్. కృష్ణం నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి, రాష్ట్ర కౌన్సిలర్స్ కె.శ్రీనివాసరావు, జి.పద్మావతి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాస్‌లు మాట్లాడారు.

సెప్టెంబర్ 23న విజయనగరం నుండి ప్రచార యాత్ర జామి చేరుకున్నది. జిల్లా సీనియర్ నాయకులు జి.వెంకటరావు పతాకా విష్కరణ చేసారు. జిల్లా కార్యదర్శి జి.రాజారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రెడ్డి మోహనరావు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.వాసుదేవ రావు, ఎం.తాతం నాయుడు మాట్లాడి వందన సమర్పణ చేసారు.

**విశాఖ**

సెప్టెంబర్ 23న విజయనగరం జిల్లా నుండి విశాఖ జిల్లా పెందుర్తికి ప్రవేశించింది. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్ .అంబేద్కర్ ఆధ్వర్యంలో డప్పులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, రెడ్డి మోహనరావులకు ఘన స్వాగతం పలకడం జరిగింది. 8 కార్లు 30 మోటారు సైకిల్ లతో భారీ ర్యాలీగా పెందుర్తి కేంద్రం వద్దకు చేరుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొదట పెందుర్తి కేంద్రం వద్ద పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్. నాగామణి గారిచే పతాకావిష్కరణ గావించడం జరిగింది.

పెందుర్తి నుండి ఎన్ఏడి జంక్షన్ వద్ద గల యుటిఎఫ్ జిల్లా కార్యాలయానికి ర్యాలీగా చేరుకోవడం జరిగింది.జిల్లా కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు సామారాజులు పతాకావిష్కరణ గావించడం జరిగింది.గేయాలాపన అనంతరం హాజరైన సభికులను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు మాట్లాడటం జరిగింది.

అనంతరం జిల్లా కార్యాలయం నుండి ఎయిర్ పోర్ట్, గాజువాక మీదుగా కూర్మన్నపాలెం వద్ద ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకోవడం జరిగింది. జిల్లా పూర్వ ప్రధానకార్యదర్శి వై.ఆర్.కె. ప్రసాద్ పతాకావిష్కరణ గావించడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా మాట్లాడటం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్. అంబేద్కర్ వందన సమర్పణతో విశాఖ జిల్లాలో జాతా కార్యక్రమం ముగిసింది. అనంతరం లంకెలపాలెం వద్ద జాతాను అనకాపల్లి జిల్లాకు అప్పగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, సహాధ్యక్షులు రొంగలి ఉమా, ఎం.రామకృష్ణ, కార్యదర్శులు చుక్క సత్యం, సామారాజులు, ఉప్పాడ రాము,అవగడ్డ సత్యకళ,రాష్ట్ర కౌన్సిలర్లు తాడానా అప్పారావు,వంగా రామలక్ష్మి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

సెప్టెంబర్ 26 రాత్రి కోనసీమ జిల్లా నుండి చించినాడ వద్ద మన జిల్లాలోకి ప్రవేశించింది ఈ సందర్భంగా యుటిఎఫ్ కార్యకర్తలు నాయకులు ప్రచార యాత్రకు స్వాగతం పలికారు. ఉదయం నరసా పురం వద్ద నుంచి మన జిల్లా యాత్ర ప్రారంభమైంది యాత్రలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి రాష్ట్ర కార్యదర్శి కడప నుండి బి లక్ష్మీరాజా నేతృత్వం వహించారు.

జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం తదితరుల నాయకత్వంలో జిల్లాలో నరసాపురం పాలకొల్లు వీరవాసరం భీమవరం అత్తిలి తణుకు తాడేపల్లిగూడెం మీదుగా ఉంగుటూరు వద్ద ఏలూరు జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా ప్రతి సెంటర్లోనూ యుటిఎఫ్ ఉద్యమ పతాకాన్ని

ఆవిష్కరించి స్వర్ణోత్సవ సంబరాలు గురించి ప్రచారం చేసారు. నరసాపురంలో యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కామ్రేడ్ సరిపల్లి జయప్రభ పాలకొల్లులో యుటిఎఫ్ వ్యవస్థాపక సభ్యులు వలవల శ్రీరామమూర్తి వీరవాసరంలో సీనియర్ నాయకులు ఎన్ భానుమూర్తి భీమవరంలో యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి అలుగు ఇజ్రాయిల్ రాజు తణుకులో సీనియర్ నాయకులు పిల్లి విష్ణుమూర్తి తాడేపల్లి గూడెంలో యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎం రామకృష్ణ పతాకా విష్కరణలు గావించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా యాత్రకు స్వాగతం పలికి స్వర్ణోత్సవ సంబరాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయా సభలలో రాష్ట్ర నాయకులు గోపి మూర్తి లక్ష్మీ రాజా మాట్లాడుతూ అక్టోబర్ 1 స్వర్ణోత్సవ సంబరాల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు వేలాదిగా తరలిరావాలని ఏడాది పొడవున జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

సెప్టెంబర్ 27 రాత్రి పశ్చిమగోదావరి జిల్లాలో యాత్ర ముగించుకుని ఏలూరు జిల్లా ఉంగుటూరు వద్ద జిల్లా నాయకత్వం విజయరామరాజు రామభద్రం ఏలూరు జిల్లా నాయకత్వం రవికుమార్ ముస్తాఫ్ అలీలకు జాతయాత్రను అప్పగించారు.

ఈ కార్యక్రమాలలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం మార్కండేయులు సహాధ్యక్షులు కే రాజశేఖర్, కె శ్రీదేవి, కోశాధికారి సిహెచ్ పట్టాభిరామయ్య, కార్యదర్శులు పి శివప్రసాద్, జి లక్ష్మీనారా యణ, కె ఎస్ సి హెచ్ సాయిరాం, పి క్రాంతి కుమార్, కె ఎస్ రామకృష్ణ ప్రసాద్, సిహెచ్ కుమార్ బాబ్జి, పి కృష్ణకుమారి, డి ఏసుబాబు, ఎస్ రత్నరాజు, రాష్ట్ర కౌన్సిలర్లు, జీవీ వి రామానుజరావు, సిహెచ్ కృష్ణమోహన్, ఎంవి రాజశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కెవి సత్యనారాయణ, సభ్యులు పులకండం, శ్రీనివాస్, జిఎస్ఎస్ఆర్ స్వామి, ఎంవి రాజేశ్వర రావు తదితరులు నాయకత్వం వహించారు.

## కాకినాడ

కాకినాడ జిల్లాలో యుటియఫ్ ప్రచార యాత్ర అత్యంత ఘనంగా సెప్టెంబర్ 25వ తేదీన జరిగింది. 25వ తేదీ ఉదయం కాకినాడ జిల్లా పెదబ్రహ్మదేవం దగ్గరకు రాష్ట్ర ప్రచార యాత్ర చేరగా కాకినాడ జిల్లా యుటియఫ్ నాయకత్వం ఆహ్వానం పలికింది. అక్కడి నుండి సామర్లకోట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సామర్లకోటలో జోగా అప్పా రావు, పెద్దాపురంలో జి.ప్రభాకరవర్మ, జగ్గంపేటలో టి.సూర్య నారాయణ, కత్తిపుడిలో జి.అప్పలనాయుడు, గొల్లప్రోలులో డి.పద్మ నాభం, పిఠాపురంలో కె.సత్తిరాజు, కాకినాడ నగరంలో యుటియఫ్ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు.

అనంతరం యుటియఫ్ కాకినాడ ఆఫీసునందు రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ యుటియఫ్ పతాకాలను ఆవిష్కరించారు. ఈ ప్రచారయాత్ర ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా నేతృత్వంలో అత్యంత ఘనంగా జరిగింది. మొత్తం 8 చోట్ల పతాక ఆవిష్కరణలు జరిగాయి.

ఈ ప్రచార యాత్రలో ప్రచార రథం ఆకర్షణీయంగా నిలవగా మొత్తం 350 బైకులు, 6 కార్లలో యాత్ర జరిగింది. వందలాది యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులతోపాటు రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, జిల్లా ప్రధానకార్యదర్శి టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నాగేశ్వరరావు పాటు ఎం.వి.సాయిరాం, టి.సీతరామయ్య, ఐ.ప్రసాదరావు, నాగమణి, పి.వి.ఎన్.గణేష్‌బాబు మరియు ఇతర జిల్లా కార్యదర్శులు మొ॥వారు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏర్పాట్లు జగ్గంపేట యుటియఫ్ శాఖ ఏర్పాటు చేసింది. వారికి ప్రత్యేక అభినందనలు. ప్రచారయాత్రను జయప్రదం చేసిన ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు జిల్లా శాఖ ఉద్యమాభి నందనలు తెలిపింది.

## కోనసీమ

సెప్టెంబర్ 26న డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రామచంద్రపురం వద్ద ప్రారంభమై రాత్రికి రాజోలు మీదుగా చించినాడ బ్రిడ్జి వద్ద పశ్చిమగోదావరి జిల్లా కార్యకర్తలకు అందివ్వడం జరిగింది.

రామచంద్రపురం, మండపేట, కొత్తపేట, ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు సెంటర్‌లలో యుటియఫ్ పతాకావిష్కరణలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శు బి.లక్ష్మిరాజా, డి.వి.రాఘవులు పాల్గొన్నారు. చోడవరం జంక్షన్ వద్ద నుండి ప్రారంభమైన జాతా రామచంద్రపురం టౌన్ ఎంఆర్‌సి వద్ద సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు పతాకావిష్కరణ చేసారు. రాష్ట్ర కార్యదర్శి డి.వి.రాఘవులు, జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా కార్యదర్శులు రాయుడు శ్రీనివాస్, ఎం.ప్రదీప్‌కుమార్, జి.రాజు, వై.సురేందర్‌కుమార్, వై.మురళీమోహన్, వై.వి.ఎస్.బాలాజీ, కొప్పిశెట్టి శ్రీనివాస్, టి.విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జాతలో సిహెచ్.కేశవరావు, టి.దుర్గాప్రసాద్, ఎం.టి.వి. సుబ్బారావు, పెన్నాడ శ్రీనివాసరావు, పి.మురుగేశ్వరరావు, జి.వి. రమణ, డి.శ్రీనివాస్, పి.లింగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రతి కేంద్రలోనూ స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ఎంఆర్‌సి వద్ద సీనియర్ నాయకులు పి.వెంకటేశ్వరరావు, మాచవరం కేంద్రంలో జి.చిట్టిబాబు, మండపేట సెంటర్‌లో గంటి వీర్రాజు, రాజుపాలెం సెంటర్‌లో పండా ప్రసాద రావు, కొత్తపేట గారల్స్ హైస్కూల్ సెంటర్‌లో కె.వి.రమణ, ముమ్మిడి వరం వద్ద జి.సత్యనారాయణ, ఎన్.అబ్బులు, రెడ్డి వీరాస్వామి, అమలాపురం యుటియఫ్ కార్యాలయం వద్ద కె.సత్యనారాయణ, రాజోలు ఎంఆర్‌సి వద్ద సిహెచ్.సూర్యప్రకాశరావు పతాకావిష్కరణలు చేసారు. అనంతరం చించినాడ బ్రిడ్జి అవతల ప్రశ్చిమగోదావరి జిల్లా కార్యకర్తలకు జాతా పతాకాన్ని అందించడం జరిగింది.

## తూర్పుగోదావరి

రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకల జాతాలు ఉత్తరాంధ్ర ఇచ్ఛాపురం నుండి ప్రారంభమై సెప్టెంబర్ 24వ తేదీన మధ్యాహ్నం 4 గం॥లకు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో ప్రవేశిం

చింది. రాత్రికి రాజమండ్రి నిడదవోలు కడియం మీదుగా అనపర్తి మండలం గుండా పెద్ద బ్రహ్మదేవం వద్ద కాకినాడ జిల్లా కార్యకర్తలకు అందించడం జరిగింది.

గోకవరం, కోరుకొండ, రాజమండ్రి, నిడదవోలు, కడియం, అనపర్తిలలో యుటియఫ్ పతాక ఆవిష్కరణలు చేయుటకు దిమ్మలు కట్టించి పతాకావిష్కరణలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఎన్.అరుణ కుమారి పాల్గొన్నారు.

అల్లూరి జిల్లా రంపచోడవరం నుండి వచ్చిన ప్రచార జాతాకు గోకవరం మండలంలోని రామన్నపాలెం వద్ద జిల్లా నలుమూలల నుండి వచ్చిన కార్యకర్తలు, రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జయకర్, షరీఫ్ జిల్లా కార్యదర్శులు స్వాగతం పలుకగా ఠాణా సెంటర్ మీదుగా గోకవరం ఎంఆర్సి వద్దకు బైకులు, నినాదాలతో చేరుకున్నారు.

గోకవరం ఎంఆర్సి వద్ద ఆర్పి దేవవాణి, కోరుకొండ దాచూరి రామిరెడ్డి భవన్ వద్ద జిల్లా కార్యదర్శి పి.మురళీకృష్ణ, రాజమహేంద్ర వరం జిల్లా కార్యాలయం వద్ద టి.వెంకట్రావు మరియు కె.బ్రహ్మాజీ రావు సంయుక్తంగా పతాకావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.షరీఫ్, అధ్యక్షులు పి.జయకర్, జిల్లా కార్యదర్శులు రవిబాబు, రమేష్‌బాబు, ఎం.శ్రీనివాస్, ఎన్.వి.వి. తాతారావు, డివివి సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు. నిడదవోలు మండల ఆఫీస్ వద్ద సారథి, కడియం సెంటర్ వద్ద కె.వీరభద్రరావు, అనపర్తి సెంటర్ వద్ద శ్యాంసంగ్ పతావిష్కరణలు చేసారు. ఆ,యా ప్రాంతాలలో స్థానిక కార్యకర్తలు, ప్రస్తుత పూర్వ నాయకత్వం పాల్గొన్నారు.

### ఏలూరు

సెప్టెంబర్ 27వ తేదీ సాయంత్రం పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఉంగుటూరు మండలం నాచుగుంట ఊరి వద్ద హైవేలో ఏలూరు జిల్లాలోకి ఆహ్వానం పలుకుతూ జిల్లా నాయకత్వం, ఉంగుటూరు మండల శాఖ ప్రచార యాత్రను పశ్చిమగోదావరి జిల్లా నుంచి స్వీకరించి ఏలూరు జిల్లాలోని తీసుకొని వెళ్లడం జరిగినది ప్రచార యాత్ర రాష్ట్ర కమిటీ సభ్యులు రాత్రి నారాయణ పురంలో బస చేసి, సెప్టెంబర్ 28వ తేదీ గురువారం ఏలూరు జిల్లాలో ప్రచార యాత్రను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ గారు నారాయణపురం వద్దనుండి ప్రారంభించారు.

జిల్లాలో మొదటి పాయింట్ నారాయణపురం జడ్పీ హైస్కూల్ వద్ద నిర్మించిన పతాక స్తూపం వద్ద పూర్వపు రాష్ట్ర కార్యదర్శులు పి.వి నరసింహారావు, వి. కనకదుర్గ సంయుక్తంగా పతాకా విష్కరణ చేసినారు. అనంతరం జిల్లా సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో పతాక గేయం ఆలపించబడినది. నారాయణపురం హైస్కూల్ నందు సభ నిర్వహించబడినది. రాష్ట్ర నాయకత్వం అందర్నీ స్వర్ణోత్సవాల ప్రారంభ సభకు ఆహ్వానించింది. పోస్టర్ ఆవిష్కరణ జరిగినది.

ప్రచారయాత్రలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్. ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి, రాష్ట్ర కార్యదర్శిలు లక్ష్మీరాజా, సుభాషిని, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముస్తఫా ఆలీ రవికుమార్ రుద్రాక్షి నాయకత్వంలో జిల్లా కమిటీ, మండల నాయకత్వం, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండవ పాయింట్ ద్వారకా తిరుమలకు 20 కారులు 25 బైక్స్‌తో 40 కిలోమీటర్ల ప్రయాణం చేసి వెళ్లడం జరిగినది. ద్వారకాతిరుమల యుటిఎఫ్ భవనము నందు నిర్మించ బడిన పతాక స్తూపం వద్ద జిల్లా పూర్వపు గౌరవ అధ్యక్షులు సిహెచ్ జగన్మోహన్ రావు, జిల్లా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి ఇరువురు కలసి సంయుక్తంగా పతాకావిష్కరణ చేసినారు అనంతరం పతాక గేయం ఆలపించబడినది. యుటిఎఫ్ కార్యాలయం సమావేశ మందిరంలో సభ నిర్వహించబడినది.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. ఎస్. ప్రసాద్ మరియు రాష్ట్ర కోశాధికారి గోపి మూర్తి సందేశం ఇచ్చారు. అక్కడనుండి మూడో పాయింట్ జంగారెడ్డిగూడెంనకు 22 కార్లు 25 బైక్స్‌తో 40 కిలోమీటర్ల ప్రయాణం చేసి జంగారెడ్డిగూడెం యుటిఎఫ్ కార్యాలయంలో నిర్మించబడిన పతాక స్తూపం వద్ద జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, జిల్లా సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్ రావు పతాకావిష్కరణ చేసారు. అనంతరం పతాక గేయం ఆలపించ బడినది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గారు సందేశం ఇస్తూ స్వర్ణోత్సవాల ప్రారంభ సభకు అందర్నీ ఆహ్వానించారు. పోస్టరు విడుదల చేశారు. అక్కడ నుండి నాలుగవ పాయింట్ చింతలపూడికి 45 కిలోమీటర్లు ప్రయాణం చేసి చింతలపూడి పాత బస్టాండ్ సెంటర్ సమీపంగా నిర్మించబడిన పతాక స్తూపం వద్దకు చింతలపూడి పురవీధులలో 25 కార్లు 35 బైక్స్‌తో ర్యాలీ జరిపి పూర్వపు జిల్లా కార్యవర్గ సభ్యులు సూరా రెడ్డి గారు జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ గారు సంయుక్తంగా పతాకావిష్కరణ చేసినారు.

ఐదో పాయింట్ అయినా ఏలూరునకు 25 కార్లు 20 బైక్స్‌తో 50 కిలోమీటర్లు ప్రయాణం చేసి ఏలూరు నగరంలో ర్యాలీ చేస్తూ యుటిఎఫ్ జిల్లా కేంద్ర కార్యాలయం వద్ద నిర్మించబడిన స్థూపం వద్ద రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు ప్రస్తుత ఎమ్మెల్సీ షేక్ సాబ్జి గారు ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి సంయుక్తంగా పతాకావిష్కరణ చేసినారు. అనంతరం జిల్లా కేంద్ర కార్యాలయంలో 140 మందితో సభ జరిగినది రాష్ట్ర నాయకత్వం గౌరవ ఎమ్మెల్సీ మాట్లాడినారు పోస్టర్ ఆవిష్కరణ చేసినారు అనంతరం ఏలూరు నుండి హనుమాన్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి హనుమాన్ జంక్షన్ ఊరి బయట హైవే బ్రిడ్జి కింద కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులకు నాయకత్వానికి ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రచార యాత్రను అప్పజెప్పటం జరిగినది. అక్కడ నుండి కృష్ణాజిల్లా వారితో పాటుగా హనుమాన్ జంక్షన్ వద్ద పతాకావిష్కరణ జరిగింది. మొత్తం జిల్లాలో ప్రచార యాత్ర 200 కిలోమీటర్లు పైనే నిర్వహించడం జరిగినది.

### ప్రకాశం

25 సాయంత్రం నెల్లూరు నుండి వచ్చిన జాతాను కందుకూరులో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాసరావు, ఎస్. రవిలు జాతర రిసీవ్ చేసుకుని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో 25 రాత్రికి కనిగిరి చేరింది. 26 ఉదయం

ప్రకాశం జిల్లాలోని కనిగిరి పట్టణంలో ఉదయం 8 గంటలకు యుటిఎఫ్ కార్యకర్తల సమక్షంలో సీనియర్ నాయకులు కామ్రేడ్ రామచంద్ర రెడ్డి గారి చేతుల మీదుగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం బహిరంగ సభ జరిగింది. అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి బీ పేట కు చేరుకుంది. కాంప్లెక్స్ అయినప్పటికీ బి పేట యుటిఎఫ్ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఈటీఎఫ్ కార్యకర్తలు వచ్చి స్వాగతం పలకగా మధ్యాహ్నం 12 గంటలకు యుటిఎఫ్ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఆవుల సుబ్బారెడ్డిచేతుల మీదుగా జెండాను ఆవిష్కరించి, కార్యాలయంలో సభ నిర్వహించారు. ర్యాలీగా బయలుదేరి మార్కాపురం పట్టణానికి చేరుకున్నాము. మార్కాపురం కార్యాలయంలో యుటిఎఫ్ కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసి తదనంతరం యుటిఎఫ్ సీనియర్ నాయకులు కామ్రేడ్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించడం జరిగింది. కార్యాలయంలో సభ నిర్వహించారు. అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి పొదిలిపట్నానికి చేరుకున్నాం, అక్కడ భోజనం అనంతరం జండా కామ్రేడ్ సుబ్బారావుఆవిష్కరించి. సభ నిర్వహించారు. ర్యాలీగా బయలుదేరి చీమకుర్తి చేరుకోగా అక్కడ ఉన్న కార్యాలయంలో యుటిఎఫ్ జెండా కొమ్మోజు శ్రీనివాసరావు ఆవిష్కరించి, సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలు నగరానికి చేరుకున్నాం. ఒంగోలులో పెద్ద ఎత్తున కార్యకర్తలు ర్యాలీకి స్వాగతం పలికి, సీనియర్ నాయకులు కామ్రేడ్ఆదినారాయణ గారి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించి, బహిరంగ సభను నిర్వహించి 150 బైకులతో నగరంలో ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీతో ప్రకాశం జిల్లాలో జాత ముగిసింది.

### శ్రీసత్యసాయి

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపూర్, పెనుకొండలో ప్రారంభ మైంది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1974 ఆగస్టు 10 సమైక్యాంధ్ర కోసం, విచ్ఛిన్నకర ఉద్యమాలకు వ్యతిరేకంగా అవినీతికి వ్యతిరేకంగా ప్రజలందరికీ విద్య అందాలనే లక్ష్యంతో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆ లక్ష సాధన దిశలో ఎంతోమంది అమరులయ్యారని, చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచురి రామిరెడ్డి, మైనేని, గంగిశెట్టి పోలిశెట్టి, వత్సవాయి లాంటి ఎందరో మహోన్నతులు నిర్మించిన ఈ సంఘం నేడు ఉపాధ్యాయుల ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడిందని తెలియజేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యుటిఎఫ్ పనిచేయడం కాదు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో హిందూపురం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు గారు జెండా ఆవిష్కరణ చేశారు .తదుపరి ప్రచార జాత ప్రారంభ సూచిక గా బెలూన్లను, తారాజువ్వలను, పావురాలను ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి మారుతి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు భూతన్న, ఉపాధ్యక్షురాలు సీతా మాహాలక్ష్మి, ఉపాధ్యక్షులు జి.హెచ్. బాబు కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు నారాయణ స్వామి, తహీర్ వలి, శివ శంకర్, సీనియర్ కార్యకర్త కె.నాగేంద్ర, జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రామకృష్ణ, ఆడిట్ కమిటీ సభ్యులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, మహంతి, చెన్న, రంగనాథ్, సుల్తాన్, హనుమంతప్ప, సురేష్, ముస్తఫా, మురళి, చాంద్ భాషా, కిష్టప్ప

రమేష్, కృష్ణా నాయక్, నరేష్ సోమశేఖషార్, నబీ, రామకృష్ణ నాయక్, ఉపేంద్ర, అదిజినేష్, గాయత్రి, లావణ్య గౌరమ్మ, జావీద్, నరసింహులు, పెద్ది రాజు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు

ప్రచార జాత అనంతపురం జిల్లా హిందూపురం నుండి బయలుదేరి సెప్టెంబర్ 21న కర్నూలు జిల్లా పత్తికొండ మండలంలో ప్రవేశించింది. ప్రచారజాత వెంట రాష్ట్రఅధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ మరియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.ఎల్లప్ప, ఎస్.ఎం. జయరాజు వున్నారు. సెప్టెంబర్ 22 ఉ.8 గంటలకు బైకులతో పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజక వర్గాలలో వుండే అన్ని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా ఆఫీసు బేరర్లు హాజరైనారు. బైకులతో పత్తికొండ పురవీధుల గుండా నినాదాలతో అంబేద్కర్ సెంటర్ చేరుకొని పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం 50 సం.లలో చేసిన పోరాటం, సాధించిన ఫలితాలను వివరించారు. పత్తికొండలో జిల్లా భాద్యులు జి.భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి యన్.నాగమణి పాల్గొన్నారు. జిల్లా సహాధ్యక్షులు శ్రీ రవి కుమార్ జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ మారెప్ప, జి.హేమంత్ కుమార్ జిల్లా ఆర్థిక కార్యదర్శి యస్.దావీదు, దేవపాల్, గాదిలింగప్ప, జీవిత, వెంకటేశ, కాశీం, నాగరాజు, యెహోశువ, సునీల్, క్రిష్ణమూర్తి వున్నారు.

పత్తికొండ నుండి కోడుమూరు మండలములో అంబేద్కర్ సర్కిల్ లో మాజీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు యన్. నరసింహుడు పతాకావిష్కరణ చేశారు. నరసింహుడు మాట్లాడుతూ సంఘం పోరాటాల ద్వారా సాధించిన విజయాలను వివరించారు.

కోడుమూరు నుండి కర్నూలుకు మధ్యాహ్నము 1-00 గంటకు చేరుకుంది. సి.క్యాంపు సెంటర్ కర్నూలు లో మాజీ జిల్లా అధ్యక్షులు, పుల్లయ్య పతాకావిష్కరణ గావించారు. యస్.యమ్.జయరాజు, జె.ఎల్లప్ప, రవికుమార్ లు మాట్లాడారు. జిల్లా కార్యదర్శులు ఇబ్రహీం, లక్ష్మీదేవి హాజరయ్యారు. సీనియర్ నాయకులు జి.మద్దులేటి, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి నాగమణి ప్రసంగించారు. మధ్యాహ్న భోజన అనంతరం మన కర్నూలు జిల్లా నుండి నంద్యాల జిల్లాకు బయలుదేరి పాణ్యం మండలం వద్ద నంద్యాల జిల్లాకు అప్పగించారు.

### నంద్యాల

సెప్టెంబర్ 22న ప్రచార యాత్ర నంద్యాల జిల్లా పాణ్యంకు సాయంత్రం చేరింది. పతాకావిష్కరణ కార్యక్రమం పూర్వ గౌరవాధ్యక్షుడు ఎన్.నరసింహుడు చేసారు. ఎన్. వెంకటేశ్వర్లు, శ్రీమతి నాగమణి, నరసింహుడు ప్రసంగించారు.

యాత్ర సాయంత్రం నంద్యాల చేరుకున్నది. పతాకావిష్కరణ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి చేశారు. అనంతరం ఎన్.వెంకటేశ్వర్లు గారు ఎన్ నాగమణి, పూర్వ గౌరవాధ్యక్షుడు ఎన్ నరసింహుడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పివి ప్రసాద్ జె.సుధాకర్‌లు ప్రసంగించారు.

యాత్ర సాయంత్రం ఆళ్లగడ్డ చేరుకున్నది. అక్కడ పతాకావిష్కరణ సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిలర్ అయిన ఎం. ఐజయ్య గారు చేశారు. ఎం.ఐజయ్య ఎన్.వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ.వీ.ప్రసాద్ జే.సుధాకర్లు ప్రసంగించారు.

రాత్రి 8 గంటలకు ప్రచార యాత్ర కడప జిల్లా మైదుకూరు బయలు దేరింది.

**కడప**

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సంబరాల్లో భాగంగా సెప్టెంబర్ 23న కడపలో జరిగిన బైక్ జాతాలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు.

రాజంపేట రోడ్డులోని వైయస్సార్ సర్కిల్ నుండి వై జంక్షన్, యర్రముక్కపల్లి సర్కిల్ మీదుగా బాలాజీ నగర్‌లోని యుటిఎఫ్ భవన్ వరకు జాతా నిర్వహించారు. యుటిఎఫ్ భవన్ వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు జెండా ఆవిష్కరించారు.

రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు సహాధ్యక్షులు కే సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగాన్ని కాపాడుకుందాం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకుందాం అన్న నిదానంతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు టీంల ఆధ్వర్యంలో జాత కొనసాగుతుందని అన్నారు. గత ప్రారంభ సభకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాళెం మహేష్ బాబు,రవికుమార్, నరసింహా రావు, ప్రభాకర్, సివి రమణ, నాగిరెడ్డి గోపినాథ్ కిరణ్ కుమార్ చంద్ర శేఖర్ విజయ కుమార్ జానకి రామ్ నాగరాజు హిపాజితుల్లా జి.వెంకట సుబ్బయ్య జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్, డి.ఎం.ఓబులేసు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గండి సునీల్ కుమార్ సగిలి రాజేంద్ర తదితరులు జాతాకు ఆహ్వానం పలుకుతూ సంఘీభావం తెలియజేశారు.

**బద్వేల్**

యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల ప్రారంభ ఉత్సవాలను పురస్కరించుకొని చేపట్టిన రాష్ట్రవ్యాపిత బైక్ జాతా సెప్టెంబర్ 23న ఉదయం బద్వేల్ కు చేరుకుంది. చెన్నంపల్లె వద్ద యుటిఎఫ్ నాయకులు బైక్ జాతాకు ఆహ్వానం పలికి, పట్టణంలో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్దకు చేరుకుని యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడారు.

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సామాజిక చైతన్యం కలిగిన యుటిఎఫ్ కార్యకర్తలపై ఉందన్నారు. అక్టోబర్ 1వ తేదీ విజయవాడలో జరగనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు వేలాదిగా హాజరై ఉపాధ్యాయుల ఐక్యతను చాటాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, గౌరవాధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షుడు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శులు డి.గురు ప్రసాద్, కె.చెన్నయ్య, సి.వి.రమణ, మురళీకృష్ణ, ఎం. ప్రభాకర్, బద్వేలు మండల అధ్యక్షులు టి.శివ ప్రసాద్, గోపవరం మండల అధ్యక్షులు వీర దాసరి క్రిస్టఫర్, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు ఈశ్వరరావు, కాశినాయన మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, రామచంద్రయ్య, సుధాకర్, పి.శ్రీనివాసరెడ్డి, ఎస్.మస్తాన్ వలి, కొండయ్య, సుబ్బారావు, పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, రామ్మోహన్, కృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.నాగేంద్రబాబు, కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు షరీఫ్, జి.నాగార్జున జాతకు ఆహ్వానం పలికి సంఘీభావం తెలియజేశారు.

**అన్నమయ్య**

సెప్టెంబర్ 23న ప్రచార జాత రాయచోటి చేరుకోవటం జరిగింది. ఈ జాత అన్నమయ్య జిల్లాలో మూడు కేంద్రాలలో పతాకావిష్కరణ, సభ,బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. రాయచోటి మరియు పీలేరు ప్రాంతాల్లో జెండా దిమ్మెలు కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది.

మొదటగా రాయచోటిలో 50 బైకు లతో ర్యాలీ అనంతరం సీనియర్ మహిళా కామ్రేడ్ డి.గంగాదేవి జెండా ఆవిష్కరణ చేశారు.తర్వాత బహిరంగ సభ జరిగింది.

రాయచోటి నుండి పీలేరులో పతాకావిష్కరణ ఉమ్మడి చిత్తూరు జిల్లా పూర్వ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధా క్రిష్ణచే జరిగింది. పతాక ఆవిష్కరణ అనంతరం ప్రచార జాతా మదనపల్లె బయలు దేరింది.

